జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php








సంపుటి 4 సంచిక 279 | హైదరాబాద్, జులై 30 శుక్రవారం 2021 | 8 పేజీలు | వెల : 5.00


# హామీల అమలుపై.. ప్రజల్లో అనుమానాలు

- దళితుల మద్దతు పొందని దళిత బంధు
- పాలకుల తీరుపై ప్రజల్లో అసంతృప్తి
- ఎన్నికలు ఉంటేనే అభివృద్ధి చేస్తారా..? అంటూ అధికార పార్టీని ప్రశ్నిస్తున్న విపక్షాలు
- నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేల రాజీనామాల కై పోరు బాట పట్టనున్న ప్రజాసంఘాలు




ఇక కొత్తగా హామీలు వద్దు మహాప్రభో ...
పాత హామీలు నెరవేరుస్తా అని ఒక్క హామీ ఇవ్వండి చాలు

(టిఆర్ఎస్ వాళ్లు ఏమన్న సన్నాసులా..మాది రాజకీయ పార్టీ. రాజకీయమే చేస్తాం. బరాబర్ దళిత బంధు ఓట్ల కోసమే తెచ్చినం. రాజకీయ పార్టీ రాజకీయ ప్రయోజనాల కోసమే పని చెస్తాయి అయితే ఏంది...?అంటూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు బహిరంగంగా చెప్పారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వచ్చిన నేపథ్యంలో



దిద్దుబాటు చర్యలు చేపట్టారు. రైతుబంధు కార్యక్రమం కాదు ఒక ఉద్యమం దళితుల సమగ్ర అభివృద్ధి చెందడం కోసమే ఈ పథకం తీసుకువ చ్చాం. ఈ పథకం దేశానికే ఆదర్శంగా ఉంటుంది. అంటూ ముఖ్యమంత్రి మాట మార్చారు.)

వెంకట స్వామి కామెర

ప్రజా పాలన బ్యూరో, జూలై 29 : రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్య విలువలను పాతరేస్తున్నాయి. నాయకులు విలువలను గాలికొదిలేసి అదికారం కోసం అడ్డదారులు వెతుక్కుంటున్నారు. దీంతో వారి మాటల్లో నిబద్ధత కానరావడం లేదు. బరోసా లో బాధ్యత లేదు. ఎన్నికల ముందు నాయకులు ఇచ్చిన వాగ్దానాలు ఓట్ల వరకే పరిమితం అవుతున్నాయి. చట్టసభల్లో మాట్లాడిన మాటలకు సైతం విలువ ఉండడం లేదు. నేడు రాష్ట్రంలో, దేశంలో ప్రజాస్వామ్యం అంటే హామీలు ఇవ్వడం, ఆకర్షించడం, గెలవడం , అధికారం చేపట్టడం అనె సిద్ధాంతం అమలు చేస్తున్నారు. వివిధ పార్టీల నుంచి పోటీ చేసి ప్రజల కోసం పని చేస్తామని చెప్పిన నాయకులు ఎన్నికల్లో గెలిచాక ఒకే జట్టు కట్టి అధికారాన్ని అనుబవించడానికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజల విశ్వాన్ని కోల్పోతు న్నారు.

**ఉప ఎన్నికల కోసమే దళిత బంధు**

సర్వరోగాలు అన్నింటికీ ఒకటే సొంటి వైద్యం అన్నట్లుగా రాష్ట్రంలోని దళితులందరి సమస్యలు పరిష్కారం చేసి , వారిని దళిత బందు ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొంటున్నారు. ప్రతి కుటుంబానికి 10 లక్షలు ఇవ్వడంతో ఈ అభివృద్ధిని సాధించగలుగుతాము అని ఆయనప్రజలకు బరోసా ఇస్తున్నారు. ఐతే ముఖ్యమంత్రి మాటలను దళిత సంఘాల, ప్రజలు నమ్మడం లేదు. హుజురాబాద్ ఎన్నిక తర్వాత ఈ పథకం మరుగున పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దళిత బంధు ఓట్ల కోసమే అని స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన నేపథ్యంలో ప్రజల సొమ్మును ఓట్ల కోసం ఖర్చు పెట్టే అధికారం ఎవరిచ్చారంటూ ప్రజాసంఘాలు తప్పు పడుతున్నాయి.

**హామీలు విఫలం....**

రాష్ట్రంలోని టిఆర్ఎస్ పార్టీ కేంద్రంలోని బీజేపీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయి. రాష్ట్ర రాజధాని (మిగతా 2లో..)

## నూతన విద్యా విధానం దేశ గతిని మార్చేస్తుంది

### ప్రధాన మంత్రి నరేంద్రమోడీ



న్యూఢిల్లీ,జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: జాతి నిర్మాణంలో జాతీయ నూతన విద్యా విధానం ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తమ కలలను సాకారం చేసేందుకు జాతి మొత్తం తమకు సహకరిస్తుందన్న భరోసా యువతకు వచ్చిందన్నారు. 'నూతన జాతీయ విద్యా విధానా'నికి ఏడాది పూర్తైన సందర్భంగా మోదీ జాతినుద్దేశించి ప్రసంగించారు. యువతకు సదావకాశాలు లభించడంతో పాటు తమ కలలకు తావేం ఓ రోడ్ మ్యాప్‌ను రూపొందించేందుకు వీలుగా ఈ నూతన విద్యా విధానం ఉ ంటుందన్నారు. నూతన విద్యా విధానం రూపొందించడానికి నిపుణులు ఎంతో కష్టపడ్డారని, దీని ఆధారంగా ఎన్నో నిర్ణయాలు కూడా తీసుకున్నామని పేర్కొన్నారు. మిగతా అన్ని అంశాల కంటే ఇదే చాలా ముఖ్యమైన అంశమవుతుందని, నూతన విద్యా విధానం భవిష్యత్ భారతానికి ఆధారభూతంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువతకు ఎలాంటి విద్యను అందిస్తున్నామన్న అంశంపైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, యువత స్వేచ్ఛను కోరుకుంటున్నారని, పది మందిలో గుర్తింపు రావాలని కోరుకుంటుందని, అందుకు ఈ నూతన విద్యా విధానం ఎంతో ఉపకరిస్తుందని మోదీ నొక్కి వక్కానించారు. యువత పరివర్తనాన్ని కోరుకుంటోందని, వేచి చూడడానికి ఏమాత్రం ఇష్టపడటం లేదన్నారు. కోవిడ్ కారణంగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, అయినా... మారిన పరిస్థితులను విద్యార్థులందరూ బాగా పుణికిపుచ్చుకున్నారని మోదీ సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన విద్యా విధానంలో సాంకేతికతను కూడా జోడించామని, సంకేత భాషకు 'బోధన భాష హోదా'ను కల్పించామని, ఇలా కల్పించడం ఇదే ప్రథమమని ఆయన వివరించారు. ఇకపై దీనిని ఇంగ్లీష్, హిందీ, మరాఠీ·తో పాటు ఇతర భాషల్లోనూ బోధించే వీలుంటుందని, దీని ద్వారా భారతీయ సంకేత భాష మరింత పరిపుష్టమవుతుందని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ లాంటి ఉన్నత విద్యను ప్రాంతీయ భాషల్లో అందించ డం వల్ల గ్రామీణులు, ఆంగ్లంపై పట్టులేని వారు కూడా విద్యను అందిపుచ్చు కోవచ్చని అన్నారు. (మిగతా 2లో..)

## జార్ఖండ్‌లో దారుణ ఘటన

### నడిరోడ్డుపై న్యాయమూర్తి హత్య



జార్ఖండ్, జులై 29, ప్రజాపాలన ప్రతినిధి:జార్ఖండ్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఓ న్యాయమూర్తిని నడిరోడ్డుమీద అత్యంత దారుణంగా హత్య చేశారు. ప్రస్తుతం ఆ హత్యకు సంబంధించిన వీడియో జార్ఖండ్ లో సంచలనం సృష్టిస్తోంది. ధన్‌బాద్ జిల్లా అడిషినల్, సెషన్స్ జడ్జి ఉత్తమ్ ఆనంద్ (మిగతా 2లో..)

## సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి పెద్దపీట : మంత్రి కేటీఆర్



హైదరాబాద్,జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: హైదరాబాద్ ఈ-సిటీలో సౌర పరికరాల ఉత్పత్తి ప్లాంట్‌ను ప్రీమియర్ ఎనర్జీస్ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రీమియస్ ఎనర్జీస్‌ను ప్రారంభించారు. పీవీ సెల్స్, మాడ్యూల్స్‌ను ప్రీమియస్ ఎనర్జీస్ ఉత్పత్తి చేస్తుంది. రూ. 483 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్టును ప్రీమియస్ ఎనర్జీస్ ఏర్పాటు చేసింది. రెండేళ్లలో పెట్టుబడులను రూ. 1200 కోట్లకు పెంచనున్నట్లు ప్రీమియస్ ఎనర్జీస్ వెల్లడించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. పీవీ సెల్స్, మాడ్యూల్స్ ఉత్పత్తిని ప్రారంభించిన ప్రీమియస్ ఎనర్జీస్‌కు అభినందనలు తెలిపారు. 18 నెలల్లోనే సౌర పరికరాల ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభించారు. 700 మందికి ప్రత్యక్ష ఉపాధి కల్పించినందుకు అభినందనలు తెలిపారు. ఉపాధి కల్పన ప్రభుత్వం ముందున్న అతిపెద్ద సవాల్ అని పేర్కొన్నారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్ ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీల నియామకం చేపడుతున్నామని చెప్పారు. (మిగతా 2లో..)

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరో లేఖ




హైదరాబాద్,జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కు తెలంగాణ ప్రభుత్వం మరో లేఖ రాసింది. శ్రీశైలంలో ఆంధ్రప్రదేశ్ జల విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి తెలంగాణకు అభ్యంతరం లేదని స్పష్టం చేసింది. పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని విడుదల చేయకుండా ఆపాలని కోరింది. త్రిసభ్య కమిటీ అనుమతి లేకుండా నీటి విడుదల చేయొద్దని విజ్ఞప్తి చేసింది.శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలి. పులిచింతలలో గరిష్ట విద్యుత్ ఉత్పత్తికి అనుమతి ఇవ్వాలని కోరింది. ఎత్తిపోతల పథకాలు, బోర్లకు విద్యుత్ ఉత్పత్తి అవసరమని పేర్కొన్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ 811 టీఎంసీలను గంపగుత్తగా కేటాయింపులు చేసింది. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా ధృవీకరించింది.రెండు రాష్ట్రాల మధ్య పునఃకేటాయింపుల అంశంపై (మిగతా 2లో..)




## కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం మరో లేఖ

(మొదటి పేజీ తరువాయి)

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారణ జరుపుతున్నందున 2021-22 జల సంవత్సరం నుంచి 50 :50 నిష్పత్తిలో నీటి పంపకాలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. బేసిన్‌లో ఉండే ప్రాంతాల అవసరాలు తీరిన తర్వాతనే బేసిన్ అవతల ఉండే ప్రాంతాలకు నీటిని తరలించడానికి అనుమతించాలని కేఆర్ఎంబీని తెలంగాణ ప్రభుత్వం కోరింది.

## ఆగష్టు 8న ఉప్పల్ భగాయత్ బోనాల ఉత్సవాలు



మేడిపల్లి, జూలై 29( ప్రజా పాలన ప్రతినిధి) :వచ్చే నెల ఆగష్టు 8న ఉప్పల్ భగాయత్లో బోనాల పండుగ నిర్వహించడానికి పెద్దలు నిర్ణయించారు. ఉప్పల్ భగాయత్లో వెలిసిన శ్రీ బొపనచెరువు కట్ట మైసమ్మ దేవాలయ కమిటీ ఈ మేరకు తీర్మానం చేసింది. తల్లి కట్ట మైసమ్మ దేవస్థాన బోనాల ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. బోనాల ఉత్సవాల నిర్వహణపై శాంతి భద్రతలపై, ఉత్సవాలకు బందోబస్తు వంటి అంశాలపై ఆలయ కమిటీ ఉప్పల్ పోలీసు స్టేషనులో ఉన్నతాధికారులతో ఆలయ కమిటీ సమావేశం జరిగింది. ఆగస్ట్ 8 ఆదివారం రోజున శ్రీ కట్టమైసమ్మ తల్లి బోనాలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లతోపాటు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని, అందుకు బాధ్యతల విభజన గురించి కూడా చర్చ జరిగింది. ఉప్పల్ బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఉప్పల్ పోలీస్ స్టేషనులో జరిగిన సమావేశానికి శ్రీ బొప్పన చెరువు కట్ట మైసమ్మతల్లి దేవాలయం శాశ్వత కమిటీ సభ్యులు కంచెమీద శివయ్య, షామీర్ పేట వినోద్ రెడ్డి , కమ్మ లక్ష్మణ్, దేవాలయ అర్చకులు సుమన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగకు పటిష్ట బందొబస్తూ మీర్ పేట్ సీఐ మహేందర్ రెడ్డి



బాలాపూర్: జూలై 29, ప్రజాపాలన : ప్రజలందరూ కోవిడ్ నిబంధనలను పాటిస్తూ, సంతోషంగా జరుపుకోవాలని, ఏటువంటి పుకార్లు నమ్మకుండా ఉండాలని మీర్ పేట్ ఇన్స్పెక్టర్ సీఐ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ఆలయ కమిటీ సభ్యులతో మీర్ పేట్ సిఐ మహేందర్ రెడ్డి వారి పోలీస్ బృందం తో కలిసి బడంగ్ పేట్ లో ఉన్నటువంటి సి కే ఆర్ %డ% కే టీ ఆర్ ఫంక్షన్ హాల్ లో శాంతి సమావేశం గురువారం నాడు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆలయ సభ్యుల సూచనలను అనుసరించి చర్యలను తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతు..... రాబోయే బోనాల పండుగ సందర్బంగా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ప్రజలందరూ కోవిడ్ నిబంధలను పాటిస్తూ, సంతోషంగా జరుపుకోవాలని, ఎటువంటి పుకార్లు నమ్మకూడదని, చట్టాన్ని ఎవరు చేతులలోకి తీసుకోకూడదాని, ఎటువంటి సమాచారం వున్న పోలీస్ వారికి తెలియచేయాలనీ అన్నారు. పోలీస్ సిబ్బంది మొత్తం 200 మంది సిబ్బంది తో బ్యాందొబస్తూ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు, మారయ్య, ఉదయ్ భాస్కర్, క్రిష్ణ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఏ ఎస్ ఐ లు తిరుపతి, వివిధ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఉప ఎన్నికపై సీఈసీ ఆరా!




హైదరాబాద్: హుజురాబాద్ ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం ఆరా తీసింది. నియోజకవర్గంలో ఉన్న స్థానిక పరిస్థితులు తెలపాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. హుజురాబాద్‌తో పాటు త్వరలో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణ చేపట్టాల్సి ఉండటంతో ప్రస్తుత ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మార్పులు చేర్పులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలీసుల వినియోగం, ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది తదితర వివరాలను సీఈసీ కోరింది. ఎప్పుడైనా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండటంతో అధికార పార్టీలో కలవరం మొదలైంది. దేశవ్యాప్తంగా 103 స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా కోవిడ్ కారణంగా వాయిదా పడుతూ వస్తున్నాయి. అయితే హుజురాబాద్ ఉప ఎన్నిక అదే తరహాలో వాయిదా పడుతుందని టీఆర్ఎస్ భావించింది. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మొదలు అయ్యే అవకాశం ఉండటంతో గులాబీ దళం కాస్త ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ విద్య: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా జూలై 29 (ప్రజాపాలన): ఈ విద్యా సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బెస్ట్ అవలేబుల్ స్కూల్స్ పథకం కింద 34 సీట్లు ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సమక్షంలో చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బెస్ట్ అవలేబుల్ పాఠశాల ఎంపిక ప్రక్రియను లక్కీ డిప్ ద్వారా నిర్వహించారు. ఈ ఎంపిక లో కలెక్టర్ తో పాటు ఆసిఫాబాద్ జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్ రావు, ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు మన్నెమ్మ, లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం జిల్లాకు 3వ తరగతి 14 సీటు ,5వ తరగతి లో 7 సీట్లు, 8వ తరగతి లో 7 సీట్లు, జనరల్ కేటగిరిలో కేటాయించారు. పివిటిజి కేటగిరిలో 3,5,8, తరగతులలో 3 సీట్లు ప్రకటించారు. గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న విద్యార్థులకు మరో 3 సీట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం 34 సీట్లను గిరిజన సంక్షేమ శాఖ విడుదల చేసిన మార్గదర్శకాల ఆధారంగా ఎంపిక చేసినట్లు డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి, ఎంపికైన బెస్ట్ అవలేబుల్ పాఠశాలలో కేటాయిస్తామన్నారు. ఈ ప్రక్రియలో ఏసీఎంవో పుల్కా ఉద్ధవ్, ఏటిడిఓ క్షేత్రయ్య, ఇంచార్జి డీఈఓ ఉదయ్ బాబు, అబిద్ అలీ, గోపాల్ జాదవ్, శకుంతల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తిని రగిలిద్దాం !



ఇబ్రహీంపట్నం జూలై 29 ప్రజాపాలన ప్రతినిధియాచారం మండలం నందివనపర్తి గ్రామం లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 9-08-2021న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారత అరక్షణ దినం పాటిద్దాం అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కరపత్రం తో బస్తీలల్లో ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రెటరీ పి అంజయ్య మాట్లాడుతూ . కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల నుండి ప్రభుత్వ రంగ సంస్థలను విచ్చలవిడిగా ప్రవేటీకరిస్తున్నది. కీలక రంగాల్లోకి విదేశీ పెట్టుబడులకు తలుపులు బార్లా తెరిచింది. బొగ్గు రైల్వే విద్యుత్ విమానాశ్రయాలు ఓడరేవులు స్టీల్ ప్లాంట్లు ఆయిల్ కంపెనీలు మొదలుకొని విద్య వైద్యం చివరికి రక్షణ రంగం దాకా కార్పొరేట్ అధిపతులకు అప్పజెబుతుంది రెండవసారి 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీకి పట్టేపగ్గాలు లేవు పార్లమెంటులో ఉన్న మంద బలాన్ని ఉపయోగించి అనేక నిరంకుశ చట్టాలను రూపొందిస్తున్నది అందులో భాగంగానే వ్యవసాయాన్ని సర్వనాశనం చే ఆహార భద్రతను దెబ్బతీసే 3 వ్యవసాయ చట్టాలను తెచ్చింది పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నీరుగార్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకు తెచ్చినవే 4 లేబర్ కోడలు గ్రామీణ ప్రాంతాల నుండి వలసలను నిరోధించి కనీసం 100 రోజులు అయినా ఉపాధి గ్యారెంటీ నిచ్చే ఉపాధి హామీ చట్టం లో కులాల విభజన తెచ్చేందుకు కుట్ర పన్నుతున్న ది, చిన్న మధ్యతరగతి మరియు రైతాంగానికి ఎంతో ఉపశమనం ఇస్తున్న ప్రస్తుత విద్యుత్ చట్టానికి సబ్సిడీ ఎగ్గొట్టేందుకు విద్యుత్ సవరణ చట్టం తెస్తున్నది అలాగే నిరంతరాయంగా పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ వంట వ్యాస్ పెరగడంతో ప్రజలమీద తీవ్రమైన భారం పడుతుంది. ఉపాధిలో కులవిభజన రాజ్యాంగ విరుద్ధం ఉపాదిపనిలో పనిచేసిన కూలీలకు ఇప్పటిమి కూలీ చెల్లించక పోవడం దుర్మార్గం వీటిని వెతిరేకిస్తూ ఆగస్టు 9న జరిగే సేవిండియా కార్యక్రమాన్ని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం జంగయ్య బుగ్గారాములు ఈశ్వరయ్య మల్లేష్ గణేష్ యాదగిరి యాదయ్య వెంకటయ్య నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ ఎనర్జీస్, సోలార్ -750 ఎండబ్ల్యు పరిశ్రమను ప్రారంభించిన కేటీఆర్



బాలాపూర్: జూలై 29, ప్రజా పాలన : ప్రతి ఇంట్లో లో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమలు అవసరమని ఐటీ శాఖ మంత్రి టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం లోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో ఈ సిటీ(ఫ్యాబ్ సిటీ) లో నూతనంగా నిర్మించిన ప్రీమియర్ ఎనర్జిస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 750 ఎం డబ్ల్యు సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి తోపాటు రంగారెడ్డి జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ తీగల అనిత హరనాథ్ రెడ్డి, ఎం ఎల్ సి వాణి దేవి, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణా రెడ్డి, పరిశ్రమల శాఖ కమిషనర్ జయేష్ రంజన్,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంస్థ ప్రతినిధులు తో పాటు ఐటీ శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.... గత సంవత్సరం 18 నెలల ముందు కరోనా విపత్కరం పరిస్థితులలో ఇక్కడ పరిశ్రమలు నిర్మించడానికి భూములు లేవునీ అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబంలో ఎవరికైనా నిరుద్యోగులైన వారికి ఉద్యోగం చేసుకోగలరని అన్నారు. 483 కోట్ల రూపాయలతో నిర్మించిన 750 ఎం డబ్ల్యు కెపాసిటీతో ప్రీమియర్ ఎనర్జీస్ సోలార్ అట్ ఇ సిటీ మ్యానుఫ్యాక్చర్ కంపెనీ ఏర్పడడం మన అదృష్టమని అంటూ, ఇక్కడున్న నిరుద్యోగులు ఇంజనీరింగ్, ఐ టి ఐ లై న నిరుద్యోగులకు ఉద్యోగం ఇవ్వడం ఇలాంటి పరిశ్రమలలోనే కొనసాగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మహేశ్వరం నియోజకవర్గం కార్పొరేషన్ కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు అధికారులు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు నేతలు బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న చెరుకుపల్లి వెంకటరెడ్డి




బాలాపూర్: జులై 29, ప్రజా పాలన : బాలాపూర్ గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ టెంపుల్, బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నేతలు తో పాటు కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిదులు, తో కలిసి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీ రాములు యాదవ్ పాల్గొన్నారు.

## హామీల అమలుపై.. ప్రజల్లో అనుమానాలు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాదులో జరిగిన జిహెచ్ఎంసి ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ వరదబాధితులకు పదివేలు ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని అటకెక్కించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ఆంధ్ర ప్రజల పై అభిమానం ఒలక బోసిన టిఆర్ఎస్ తెలుగు రాష్ట్రాల మధ్య నిటిసమస్యను జటిలం చేసి ప్రాంతియ సెంటిమెంట్ రగిలిస్తున్నారు.

నిరుద్యోగ భృతి ఇస్తామని, ఉద్యోగాల బర్తీ చేస్తామని చెప్పి నేడు ఆ హామీలు మరిచారు. హుజురాబాద్ లో ప్రత్యేకరాష్ట్ర సెంటిమెంటు పని చేయక పోవడంతో దళితులను దళిత బంధు పేరు తో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. 1000 కోట్లు వెచ్చించి ఆర్టీసీ ని ప్రగతి పథంలో కి తీసుకువస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ఆర్టీసీ ఆస్తుల విక్రయానికి ప్రయత్నిస్తున్నారు. మూడు ఎకరాల సాగు భూమి పంపిణీ పూర్తిగా విఫలం కాగా దళిత వర్గాలు అసంతృప్తితో రగిలిపోతున్నారు. ఈ నేపధ్యంలో ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని దళిత బందు తెచ్చారని రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే భారతీయ జనతా పార్టీ సైతం నిజామాబాద్ రైతులకు ఇచ్చిన హామీని, జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారు. దీంతో రాజకీయ నాయకుల హామీలపై ప్రజల్లో నమ్మకం కోల్పోతున్నారు.

**కాపాడవలసింది కూడా పాలకులే**

పాలకులు అంటే గెలవడం, అధికారం అనుభవించడం మాత్రమే కాదు. అధికారాన్ని ప్రజలకు పంచాలి, రాష్ట్రంలో ప్రజల మధ్య అంతరాలను, వివక్షతను రూపుమాపాలి. నాయకులు చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉండాలి. చట్టసభల్లో మాట్లాడిన ప్రతి మాటకు, హామీల కు చట్టబద్ధత కల్పించాలి. వ్యవస్థలను కాపాడుతూ వాటి ద్వారా ప్రజలకు న్యాయబద్ధంగా రక్షణ కల్పించాలి.కానీ ప్రజలను లంచగొండు లను చేసి , డబ్బులు పంచి ఎన్నికల్లో గెలిచిన నాయకులు నేడు ప్రజలను సోమరులుగా చేసే దిశగా వ్యవహరిస్తున్నారు. ఇది ప్రజాస్వా మ్యానికి చీడ లాంటిది. ఇప్పటికైనా స్వార్ధ ప్రయోజనాలు మానుకొని, ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే కృషి చేయాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి పెద్దపీట : మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రయివేటు రంగంలో పెట్టుబడుల ద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఏడేళ్లలో రాష్ట్రానికి 15 వేలకు పైగా పరిశ్రమలు రాగా, సుమారు రూ. 2.20 లక్షలకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. 80 శాతానికి పైగా పరిశ్రమలు తమ కార్యకలాపాలు ప్రారంభించాయని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు.

## జార్ఖండ్‌లో దారుణ ఘటన

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉదయం మేయిన్ రోడ్డుపై జాగింగ్ చేస్తున్నారు. ఆ సమయంలోనే వెనక నుంచి వచ్చిన ఓ ఆటో ఆయన్ని ఢీకొట్టి వెళ్లిపోయింది. ఆయన రక్తపు మడుగులో ఉన్న ఆనంద్‌ని ఓ వ్యక్తి ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.అయితే ఆయన జడ్జి ఆనంద్ అని అక్కడ ఎవరూ గుర్తుపట్టలేదు. మరోవైపు ఆయన కనిపించడం లేదని బుధవారం ఉదయం 7 గంటల సమయంలో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి ఆటో ఢీకొనడంతో గాయపడి ఆసుపత్రిలో మరణించిన వ్యక్తి న్యాయమూర్తి ఉత్తమ్ ఆనంద్ అని గుర్తించారు. అయితే ఈ కేసులో సీసీటీవీ ఫుటేజీ పరిశీలించిన పోలీసులకు దిమ్మతిరిగే నిజాలు తెలిశాయి. అది ప్రమాదం కాదని ఉద్దేశపూర్వకంగా చేసిన హత్యగా తేల్చారు. ఆ ఆటోను కొద్ది గంటల క్రితమే దొంగిలించిన దుండగులు ఈ దారుణానికి పాల్పడినట్లు వెల్లడైంది.ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై లోతైన దర్యాప్తు జరపాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు నిందితులను పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. జడ్జి ఆనంద్ ఇటీవల ఇద్దరు గ్యాంగ్‌స్టర్లకు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించారు. దీంతో పాటు ఆయన పలు హత్యలకు సంబంధించిన కేసులను విచారిస్తున్నారు. ఈ కక్షతోనే ఆయన్ని హత్య చేసి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. జడ్జి ఉత్తమ్ ఆనంద్ హత్యను సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. దీనిపై గురువారం స్పందించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ.. దీనిపై తమకు సమాచారం అందిందని, బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## కిషోర్ వైద్యానికి అండగా నిలుస్తున్న పలువురు దాతల సహాయంతో రూ 1,26 లక్షలు అందజేత

### బాధ్యతగా తీసుకున్న ఎంపీపీ



ఆసిఫాబాద్ జిల్లా జూలై 29 (ప్రజాపాలన): మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు పలువురు. ఆసిఫాబాద్ మండలంలోని తుంపెల్లి కి చెందిన 3 సంవత్సరాల బాలుడు కిషోర్ కు మూత్రనాళం లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పత్రిక ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్ళడంతో పాటు సామాజిక మాధ్యమాలలో సాయాన్ని కోరుతూ పలువురు పోస్టింగ్ లో పెట్టడంతో వివిధ ప్రాంతాలకు చెందిన దాతలు స్పందించారు. గూగుల్ పే, ఫోన్ పే, ద్వారా దాతలు అందించిన ఆర్థిక సహాయాన్ని గురువారం రూ 1 లక్షా 26 వేళ 859, రావడంతో వాటిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆగస్టు 4 వ తేదీన బాలుడికి చెన్నై లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయాల్సి ఉంది, ఈ మేరకు ఆపరేషన్ బాధ్యతను ఎంపీపీ మల్లికార్జున్ తీసుకున్నారు. ఇప్పటికే బాలుడి కుటుంబానికి రూ 50 వేలు సహాయం జెడ్పి చైర్ పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే, అందజేశారు. దీంతో ఎంపీపీ మల్లికార్జున్ రూ 1, 50 లక్షల వరకు ఏర్పాటు చేశారు. బాలుడు వైద్యానికి అండగా అనిపిస్తుందా ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరిగేలా భరత్, వైరా గాడే ప్రతాప్, ఏపూరి శ్యామ్, శైలేందర్, ప్రశాంత్, సురేష్,తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కలెక్టరేట్ ఎదుట ధర్నా, కలెక్టర్ కు వినతి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 29 (ప్రజాపాలన): భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల తో కలిసి, కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు అల్లూరి లోకేష్ మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మికుల పేర్లు నమోదు నుండి రెన్యువల్ వరకు అనేక ఆటంకాలు కల్పిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం పై భవన నిర్మాణ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వెల్ఫేర్ బోర్డు లో పేరు నమోదు చేసుకోవడానికి రేషన్ కార్డు ఉండాలనే నిబంధనలతో అనేకమంది భవన నిర్మాణ కార్మికులు కార్డు పొందలేక పోతున్నారన్నారు. వెల్ఫేర్ బోర్డు కార్డు రిజిస్ట్రేషన్ కు రూ 110 లు ఉంటే మీసేవ లో రూ 200 వసూలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేరు నమోదు చేసుకున్నా పట్టణంగా కార్డు ఇవ్వడం లేదని, 2009, 2010, సం నాటికి కార్డు ఆన్లైన్ లో లేదని, చాలా మంది కార్మికులకు నష్టపరిహారాలు ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. నిర్మాణ కార్మికులకు ఢిల్లీ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, మహారాష్ట్ర, ప్రభుత్వాలు ఆర్థిక సహాయం అందించి కార్మికులను ఆదుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆ విధమైన చర్యలు చేపట్టాలని భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. సివిల్ సప్లై శాఖకు అక్రమంగా దారి మళ్లించిన వెయ్యి కోట్ల వెల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే కార్మికులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో ఉందని, సిఐటియు కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. 1996 లో కేంద్ర చట్టంలోని పెన్షన్, పిల్లల స్కాలర్ షిప్ లు, అడ్డాలలో మౌలిక సౌకర్యాలు, పనిముట్లు కొనుగోలు వంటి పథకాలను అమలు చేయడంలో కెసిఆర్ ప్రభుత్వ వైఫల్యాన్ని భవన నిర్మాణ కార్మికులు ఎండగట్టాలని సిఐటియు పిలుపునిస్తున్నారు. 55 సం పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్లు, మరుగుదొడ్ల నిర్మాణం, కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, పెండింగ్ నష్టపరిహారం నిధులు వెంటనే విడుదల చేయాలని, కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో కమలాకర్ మేస్త్రి, నిర్మాణ కార్మిక సంఘం మండలాధ్యక్షుడు రామచంద్ర మేస్త్రి, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యం మేస్త్రి, శివ, వెంకన్న తిరుపతి, ఆనంద్ రావు, రాజయ్య మేస్త్రి, తదితర భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమే



జన్నారం జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతూ వాటిని అమలు చేస్తూ ప్రజల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని పనిచేసే ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాం నాయక్ పేర్కొన్నారు, గురువారం మండలంలోని పైడిపల్లి గార్డెన్ లో నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల లబ్ధిదారులు ఇకనుండి ప్రతి నెల రేషన్ సరుకులు పొందవచ్చని సూచించారు, ఈ కార్యక్రమంలో జెసి మధుసూదన్ నాయక్ ఆర్ డి ఓ వేణు డి ఎస్ ఓ ప్రేమ్ కుమార్ ఎంపీపీ సరోజన రవీందర్రావు వైస్ ఎంపీపీ వినయ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భరత్ కుమార్ తాసిల్దార్ పుష్పలత సర్పంచుల పోరా మండల అధ్యక్షులు జాడి గంగాధర్ లబ్ధిదారులు పాల్గొన్నారు,

## పెద్ద పులులను రక్షించుకోవాలి



జన్నారం జులై 29 ప్రజా పాలన ప్రతినిధి :అడవులలో నివసించే పులులను రక్షించుకోవాలని తద్వారా మానవాళికి మేలు జరుగుతుందని ఎఫ్ డి ఓ మాధవరావు సూచించారు గురువారం ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎఫ్ డి వో మాట్లాడుతూ అడవులలో పులులు నివసించటం వలన అడవులు దట్టంగా పెరిగి వర్షాలు అధికంగా కురిసి పంటలు బాగా పండుతాయని తద్వారా మానవాళికి ఎంతో మేలు జరుగుతుందన్నారు,,

## దళిత సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో మధుసూదన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



బెల్లంపల్లి జూలై 29 ఇది ప్రజా పాలన ప్రతినిధి: దళితులను అవమాన పరిచేవిదంగా అసభ్యకరంగా మాట్లాడిన బిజెపి నాయకులు ఈటెల రాజేందర్ బావ మరిది మధుసూదన్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగిందని బెల్లంపల్లి పట్టణం దళిత సంఘాల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈటల రాజేందర్ బావమరిది అయిన మధుసూదన్ రెడ్డి ఇ దళిత నాయకులను కించపరిచే విధంగా మాట్లాడినందుకు నిరసనగా బెల్లంపల్లి పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ముందు దిష్టిబొమ్మ దహనం చేసినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను కించపరిచే విధంగా మాట్లాడిన మధుసూదన్ రెడ్డి పై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్, దళిత సంఘాల నాయకులు సముద్రాల మురళి,కుంభాల రాజేష్,కుసుమ మధు సూధన్, దుర్గం గోపాల్, కలాలి నర్సయ్య,గోమాస రాజం, కామెర దుర్గయ్య,అంగూరి సుభాష్, పట్నం చక్రధర్, దుంద్ర మహేందర్, తుంగపిండి గంగాధర్,నస్పూరి సందీప్, బడికెల శ్రావణ్, కౌన్సిలర్లు సముద్రాల లావణ్య,తుంగపిండి సుజాత,గోసిక రమేష్, జిలకర వాసు, కొమ్ము సురేష్, గ్యాస్ మధు,దామెర శ్రీనివాస్,రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పులుల రక్షణ తో వాతావరణ సమతుల్యత సాధ్యం

**చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రామలింగం**
**"ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం"**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 29 (ప్రజాపాలన): పులుల రక్షణ తోనే వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని ఆదిలాబాద్ సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రామలింగం తెలిపారు. జిల్లాలోని రెబ్బెన ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని "అడ్డా ఘాట్ గ్రామంలో "రెబ్బెన రేంజ్ అధికారిని (ఎఫ్ఆర్ఓ) పూర్ణిమ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అంతర్జాతీయ పులుల రక్షణ దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గిరిజనులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో మూడు కుట్టు మిషన్ లను, రెండు సైకిళ్ల తో పాటు, ఒక వాలీబాల్ కిట్టు ను, అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ కన్జర్వేటర్ మాట్లాడుతూ పులుల రక్షణ తో వాతావరణ సమతుల్యత సాధ్యమవుతుందని తెలిపారు. పోడు సాగు వల్ల అటవీ విస్తీర్ణం తగ్గడంతో పులుల రక్షణ కష్టంగా మారుతుందన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వులో గతంతో పోలిస్తే పులుల సంచారం పెరిగిందని అన్నారు. దీనిని మరింత పెంచాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. దీనికి అడవులను నరకకుండా ఉండడమే పరిష్కారం అన్నారు. గ్రామములో వెదురు తో వస్తువులు ఏ విధంగా తయారు చేయాలనే అంశాన్ని గిరిజనులకు నేర్పాలి అన్నారు. రానున్న రోజులలో గ్రామ పరిసర ప్రాంతాలలోని అటవీ ప్రాంతంలో వెదురు ఎక్కువగా పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీని ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పన తోపాటు ఆర్థిక స్వావలంబన పెరుగుతుందన్నారు. కుట్టు మిషన్ ల ను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు వాటి ద్వారా ఆర్థిక చేయూత పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి శాంతారామ్, అటవీశాఖ డివిజన్ అధికారి దినేష్ కుమార్, డిప్యూటీ ఆర్ఓ శ్రీధర్ చారి, సర్పంచ్ కిష్టయ్య, శిక్షణ అధికారి రవి, బీట్ అధికారులు మంగ, రమేష్, మనోహర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యాక్సిన్ కోసం పోతే కరోనా వచ్చేట్టుంది



బెల్లంపల్లి జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి:ప్రభుత్వం చేపట్టిన కరోనా వ్యాక్సిన్ కేంద్రాల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. బెల్లంపల్లి పట్టణంలో కేవలం నాల్గు కేంద్రాల్లో కరోనా వ్యాక్సిన్ వేయడానికి ఏర్పాటుచేసిన అవి స్థానిక ప్రజలకు సరిపోక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆ ఇబ్బందులు తొలగించడానికి సంబంధిత అధికారులు గానీ మున్సిపల్ అధికారులు గాని ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మరిన్ని వ్యాక్షిన్ కేంద్రాల ఏర్పాటుతో పాటు ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పిస్తూ ఎండలో నిలబడకుండా నీడ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.ఏది ఏమైనా ప్రస్తుతమ్ వ్యాక్సిన్ వేస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి వద్ద, మరియు లైన్స్ క్లబ్ ఆస్పత్రి వద్ద, క్రిక్కిరిసిన ప్రజలు ఉండడంతో వ్యాక్సిన్ వేసుకుంటే కరుణ వ్యాధి రాకుండా పోతుందేమో కానీ అక్కడ గుమిగూడి ఉండడంతో కరోనా పరిస్థితి మరింత విజృంభించే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## భార్యను గొంతు కోసి చంపిన భర్త



బెల్లంపల్లి జూలై 29 ఇది ప్రజా పాలన ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణం లోని 26 వ వార్డు కు చెందిన షాహిన్ అనే మహిళను గురువారం నాడు తన భర్త ఆసిఫ్ కత్తితో గొంతు కోసి చంపిన సంఘటన బెల్లంపల్లి పట్టణంలో కలకలం రేపింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించగా బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు షాహిన్ గత కొంత కాలంగా భార్య భర్తలు కుటుంబ కలహాలతో విడివిడిగా ఉంటున్నారని, ఇద్దరు పిల్లలతో విడిగా ఉంటున్న షాహిన్ వద్దకు ఈరోజు ఉదయం ఆసిఫ్ భార్య ఉంటున్న ఇంట్లోకి వచ్చి పిల్లలను షాపింగ్ కి బయటికి పంపించి ఎవరూ లేరని భావించిన భర్త ఆసిఫ్ కత్తితో గొంతు కోసి చంపాడని తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడు ఆసిఫ్ హత్య అనంతరం పోలీసులకు లొంగి పోయినట్టుగా తెలిపారు. ఈ హత్యకు గతంలో ఉన్న కుటుంబం కలహాలే కారణమని స్థానికులు తెలిపారు.

## ప్రభుత్వం గుర్తించిన వరి విత్తనాలనే వాడాలి



మంచిర్యాల జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి : ప్రభుత్వం జారీచేసిన వ్యవసాయ అధికారుల సమక్షంలో తయారుచేయబడిన వరి విత్తనాలను రైతులు వాడాలని వ్యవసాయ అధికారి సంగీత సూచించారు, మండలంలోని ఫోన్ కాల్ గ్రామానికి చెందిన రైతు జక్కు సత్తయ్య కు ఇచ్చిన వరి విత్తన చిరు సంచులు ఆర్ డి ఆర్ 1 2 00 నారుమడి ని గురువారం ఏవో సంగీత సందర్శించారు నారు ఏపుగా పెరిగి రైతులకు అధిక దిగుబడులు వస్తాయని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ ఫ్రీ సంధ్య రైతులు అత్తర్ నరసయ్య పాల్గొన్నారు,

## సంక్షేమ పథకాలు అమలు దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి జూలై 29 ప్రజా పాలన ప్రతినిధి:దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోని కాశీ పేట మండల కేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ మరియు కల్యాణలక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వివిధ పథకాలను ప్రవేశపెట్టి మన రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న తీరు అభినందనీయమని, లబ్దిదారులు అందరూ ఆయనకు రుణ పడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ చంద్రయ్య , వైస్ ఎంపీపీ విక్రమ్ , సింగిల్ విండో చైర్మన్ నీల , బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, మండల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, తెరాస నాయకులు, ఆర్ డి ఓ, శ్యామలదేవి , ఎమ్ ఆర్ ఓ , సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్
ప్లాట్ నెం. 31, సాగర్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034,
ఇండియా, ఫోన్: 040-23555161, 23555181, ఫ్యాక్స్: 040-40205171,
వెబ్సైట్: www.hindustanbiosciences.in,
ఇ-మెయిల్: pharma.hindustanbio@gmail.com, CIN: L26942TG1991PLC013564

నోటీస్

విషయం: సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 29(1)(ఎ) క్రింద బోర్డు సమావేశం వర్తమానం

యూనిట్: హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ (స్క్రిప్ కోడ్: 532041)

పై విషయానికి రిఫరెన్స్గా ఎక్స్ఛేంజికి ఇలా తెలియజేయబడుతుంది. దిగువ వాటిని పరిశీలించేందుకు మెస్సర్స్ హిందుస్తాన్ బయో సైన్సెస్ లిమిటెడ్ డైరెక్టర్ల బోర్డు సమావేశం శుక్రవారం 06 ఆగస్టు, 2021న మధ్యాహ్నం 2.00 గం.లకు ప్లాట్ నెం.31, సాగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, రోడ్డు నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034లో జరుగుతుంది.

1. 30-06-2021తో ముగిసిన మూడు నెలల కాలానికి కంపెనీ యొక్క ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు.
2. 30.06.2021తో ముగిసిన మూడు నెలల కాలానికి పరిమితం చేయబడిన సమీక్ష నివేదిక.
3. అధ్యక్షుని అనుమతితో ఏ ఇతర వ్యవహారమైనా.

హిందుస్తాన్ బయోసైన్సెస్ లిమిటెడ్ తరఫున
సం/-
జె.వరుణ్ వర్మ
డైరెక్టర్
(DIN:00515430)

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

శుక్రవారం 30, జులై 2021

## కేంద్రం ఎలా పంపకం చేస్తుంది?

రెండు తెలుగు రాష్ట్రాలకు పూర్తి ఆమోదం కాని తీరులో నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పలువురు పలు రకాల వ్యాఖ్యానాలు విమర్శలు చేస్తున్నారు. ఇందులో ఆశ్చర్య మేమీ లేదు. కాని ఇటీవల తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ మురళీధర్ కృష్ణ బోర్డుకు రాసిన లేఖ చూస్తే ఈ దేశంలో ఒక రాజ్యాంగం వుందని తదనుగుణంగా చట్టాలు రూపొందింప బడి అమలు జరుగుతాయనే స్పృహ ఆయనకున్నట్లు కన్పించడం లేదు. నదీ జలాల పంపిణీకి నియమింప బడే ట్రిబ్యునల్స్ తీర్పులు అందరికీ శిరోధార్యమని తుదకు ట్రిబ్యునల్స్ అవార్డులను సుప్రీంకోర్టు కూడా ఆక్షేపించే అవకాశం లేదని పైగా రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 సబ్ సెక్షన్ 8 (1)ఏం చెబుతుందో సదరు ఇంజనీరింగ్ చీఫ్‌కు తెలియదని నమ్మలేము. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 85 సబ్ సెక్షన్ 8(%ఖ%)(1)ఏం చెబుతుందంటే ఈ చట్టం కింద నియమింపబడే బోర్డు 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు నియమింప బడిన ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య నీటిని పంపిణీ చేయ వలసి వుందని స్పష్టంగా పేర్కొన్నది. అయితే బచావత్ ట్రిబ్యునల్ ఉనికినే గుర్తించనందున యాభై %--% యాభై శాతం నీటి పంపకం సిద్ధాంతం ఇంజనీరింగ్ చీఫ్ తెర మీదకు తెచ్చారు తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ మరో వింత వాదన లేఖలో పొందు పర్చారు. పెన్నా బేసిన్‌లో 300 టియంసిలు నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. వాస్తవంలో రాయలసీమలో అట్టి నిర్మాణాలు లేవు. ఒక వేళ ఉన్నా తెలంగాణకు సంబంధం లేదు. కర్ణాటకలో భారీ వర్షాలు పడితే పెన్నా, కుందు, చిత్రావతి నదులకు వరద వస్తుంది. ఇప్పటికీ రాయలసీమ వర్షాధారంగా పెన్నా కుందు నదుల ఆధారంగా బతుకు వెళ్ల దీస్తోంది. కాకుంటే తెలంగాణ ప్రభుత్వం పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద పకడ్బందీగా టెలీ మీటర్లు పెట్టించు కొని ఆంధ్ర ప్రదేశ్ వాడుకొనే కృష్ణ నీళ్లను గణించాలని బోర్డును కోరడంలో న్యాయం ఉంది. గాని పెన్నా బేసిన్‌లో రిజర్వాయర్‌లు నిర్మించుతున్నారని ఒక సాంకేతిక నిపుణుడుగా తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ అభ్యంతరం పెట్టారంటే రాజకీయ కోణం తప్ప మరొకటి కాదు. తమకు 771 టియంసిలు కేటాయించాలని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ను కోరినట్లు కూడా ఇంజనీరింగ్ చీఫ్ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు పొడిగింపబడిన బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ విచారణాంశాలు నమోదు చేసే సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలు 11వ షెడ్యూల్‌లో వున్న ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు కోసం అభ్యర్థించితే ట్రిబ్యునల్ తిరస్కరించింది. కృష్ణ నదిలో క్యారీ ఓవర్ కింద ఉన్న 150 టియంసిలు తప్ప మిగులు జలాలు చెప్పింది. తుదకు రెండు రాష్ట్రాల అభ్యర్థనపై అంగీకరించిన అంశం ఇంజనీరింగ్ చీఫ్ మరుగు పర్చారు. ఆఖరుగా తెలంగాణ 771 టియంసిలతో కలుపుకొని రెండు రాష్ట్రాలు వేయి టియంసిలకు పైగా టెండర్ పెట్టాయి. లేని నీళ్ల కోసం ట్రిబ్యునల్ వద్ద పోట్లాట తప్ప మరొకటి కాదు ఒక వేళ బచావత్ ట్రిబ్యునల్ అవార్డులో తెలంగాణకు అన్యాయం జరిగినా కృష్ణ బేసిన్ లోని నాలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ జరిగిన సందర్భంలో తప్ప రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ జరిగి నపుడు కానే కాదు. అందువల్ల కృష్ణ బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల మధ్య నీటి పంపకం జరగాలని తెలంగాణ కోర వచ్చు. తెలంగాణ ఇంజనీరింగ్ చీఫ్ వాదన ఇలా వుండగా 'కృష్ణా కీచులాటలో కేంద్రానికే లబ్ధి' శీర్షికతో డాక్టర్ భిక్షం గుజ్జా, డాక్టర్ శివ కుమార్ల వ్యాసం ఈనెల 20న ఆంధ్రజ్యోతిలో వచ్చింది. ఈ ఆర్టికల్ హెడ్డింగ్, ముగింపు సందర్భంగా రెండు రాష్ట్రాలకు చేసిన సూచనలు ఎంతో ఆమోద యోగ్యంగా ఉన్నా ఆర్టికల్‌లో ఎక్కువ భాగాలు తెలంగాణ లేవ నెత్తుతున్న అసంబద్ధ వాదనలను పోలి వున్నాయి. 'ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు అవిభక్త రాష్ట్రానికి 1005 టియంసిల నీటిని ట్రిబ్యునల్ %--% 2 కేటాయించింది. (ప్రస్తుతం అది అమలులో లేదనే అంశం గుర్తించక పోవడం ఒకింత ఆశ్చర్యకరమే) ఈ కేటాయింపులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పంచుకోవాలి. (కేవలం క్యారీ ఓవర్ కింద ఉన్న 150 తప్ప మిగిలిన నీరు ఎవరికెంతో స్పష్టంగా పేర్కొని ఉంది) కృష్ణ పరివాహ ప్రాంతంలో 66 శాతం తెలంగాణ 35 శాతం ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. ఈ మేరకు ఉమ్మడి కేటాయింపులను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు పంచే ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందని' పేర్కొన్నారు. అంటే ట్రిబ్యునల్‌తో నిమిత్తం లేకుండా పరీ వాహ ప్రాంత సిద్ధాంతం మీద కేంద్రం నీటి పంపిణీ జరగాలన్న తెలంగాణ వాదనను పరోక్షంగా వీరు వ్యక్తం చేశారు. ఏ నదీ జలాలనైనా కేంద్రప్రభుత్వం రాష్ట్రాల మధ్య పంపకం చేసిన సందర్భం లేదు. వివాద మున్న నదీ జలాలను 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు నియమింప బడే ట్రిబ్యునల్స్ కేటాయింపులు చేయాలి. ఏ ట్రిబ్యునల్ తీర్పునైనా కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన తర్వాత సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొనే అవకాశం లేదు. పైగా ఇప్పుడు అమలులో ఉన్నది బచావత్ ట్రిబ్యునల్ అవార్డు. ప్రస్తుతం విడుదలైన నోటిఫికేషన్ కూడా విభజన చట్టంలో పేర్కొన్నట్లు అమలు చేయాలే గాని రెండు రాష్ట్రాలు ఒక అంగీకారానికి రాక పోతే కేంద్ర ప్రభుత్వం పంపకం ఏలా చేస్తుందో సాగునీటి రంగ నిపుణులకే తెలియాలి. బచావత్ ట్రిబ్యునల్ 75 శాతం నీటి లభ్యత తీసుకొని కృష్ణ జలాలను శాస్త్రీయ పద్ధతిలో పంపిణీ చేసింది. వంద సంవత్సరాల్లో పాతిక సంవత్సరాల నీటి కొరతను అంచనాగా తీసుకొన్నది. గోదావరి ట్రిబ్యునల్ కూడా ఇదే పరిస్థితి అవలంభించింది. గోదావరి జలాల్లో రెండు రాష్ట్రాల మధ్య లేని గొడవలు కృష్ణ జలాల్లోనే ఎందుకు వచ్చింది? అవసరాలు ఎక్కువ!.. లభ్యత తక్కువ. అందుకే నిత్యం పోట్లాట తప్పడం లేదు. అదేవిధంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు వినియోగంలో వున్న నీటి కేటాయింపులు జోలికి వెళ్లకుండా మిగిలిన నీటిని 65 శాతం నీటి లభ్యత తీసుకొన్నది. వాస్తవమేమంటే ఏ ట్రిబ్యునల్ అయినా కేటాయించిన నీరు తమ రాష్ట్ర అవసరాలకు సరిపోక పోవడంతో చట్టాలకు తుదకు రాజ్యాంగానికి వక్ర భాష్యాలు చెప్పడంలో రెండు తెలుగు రాష్ట్రాల గొడవ ప్రథమం కాదు. ఆఖరిదీ కాబోదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రతిపాదించబడి గోదావరి జలాలు కృష్ణ బేసిన్కు తరలించే ప్రక్రియ మొదలైంది. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించుతోంది. మరి ఆంధ్రప్రదేశ్ తన వాటా నీళ్లు పెన్నా బేసిన్‌కు తరలించడం ఎట్లా నేర మౌతుంది?. రాష్ట్ర విభజన చట్టం మేరకు 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 కింద నియమింపబడిన ట్రిబ్యునల్ తీర్పును ఉభయ తెలుగు రాష్ట్రాలు ఔదల దాల్చక తప్పదు. అయితే గియితే కొత్త ట్రిబ్యునల్ తీర్పు వచ్చే వరకైనా తెలంగాణ ఔదల దాల్చ వలసి వుంది. ఆలా కాకుండా చెరి సగం అనే వాదన కృష్ణ బోర్డు లేక కేంద్ర జలవనరుల శాఖ తుదకు సుప్రీంకోర్టు కూడా మార్పు చేసే అవకాశం లేదు. ఏ రాష్ట్రమైనా నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టులో సవాలు చేయ వచ్చు. కాని బచావత్ ట్రిబ్యునల్ అవార్డు అమలును అడ్డుకోవడం సాధ్యం కాదు.

# అసలు రాష్ట్రంలో ఏం జరుగుతుంది ?

ఈటెలపై భూకబ్జా ఆరోపణలు రావడం,మంత్రిపదవి నుంచి బర్తరఫ్ కావడం ఆ తర్వాత జరిగిన పరిణామాలదృష్ట్యా రాష్ట్రంలోని ముఖ్యనాయకులను సంప్రదించడం,ఆత్మగౌరవం అనే నినాదాన్ని ఎత్తుకొని అధికారపార్టీ ఆగడాలను ధైర్యంగా,బహిరంగంగా దుయ్యబడుతూ చివరకు భారతీయ జనతాపార్టీలో చేరి తన శాసనసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేసి,జరగబోయే ఉపఎన్నిక నిమిత్తం సన్నద్ధం అవడానికి పాదయాత్రతోపాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తూ ముందుకెళుతున్నారు.మొదట్లో తన నియోజకవర్గంతో పాటు యావత్ రాష్ట్రవ్యాప్తంగా మద్దతు లభించినమాట వాస్తవం.కానీ ఎప్పుడైతే బీజేపీ తీర్థం పుచ్చుకున్నాడో సమీకరణాలన్ని క్రమంగా తారుమారవుతూ వస్తున్నాయి.అధికారపార్టీ సైతం ఈ ఉపఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రణాళికాయుతంగా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ,సరికొత్త రాజకీయానికి తెరలేపుతున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. ఈ ఉపఎన్నికల్లో ఈటెలను ఓడగొట్టాలనే ఏకైక లక్ష్యంతో అధికారపార్టీ ఎమ్మెల్యేలను,మంత్రులను రంగంలోకి దింపి,సాక్షాత్తు ముఖ్యమంత్రి సైతం పలుమార్లు ఆ నియోజకవర్గాన్ని సందర్శించి పలురకాల హామీలు ఇస్తూ వరాలజల్లు కురిపించడం అనేది దేనికి నిదర్శనమో అర్థంకాని పరిస్థితి.ప్రస్తుతం అభివృద్ధి పనులు జరగాలన్నా,మరిన్ని సంక్షేమఫలాలు పొందాలనుకున్న ఉపఎన్నికల కోసం ఎదురుచూసే పరిస్థితి దాపురించిందనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.ఈటెల ఎపిసోడ్ నేపథ్యంలో భాగంగా హుజూరాబాద్ నియోజకవర్గంలో ఎన్నోరకాల ఆశ్చర్యకరమైన విషయాలు చోటుచేసుకుంటున్నాయి.ఎప్పుడు ఎవరు ఏపార్టీ కండువా కప్పుకుంటున్నారో అర్థంకాని పరిస్థితి.మాటల యుద్ధానికి అంతే లేకుండా పోయిందని చెప్పకతప్పదు.వర్షాకాలంలో వచ్చే వరదప్రవాహాన్ని మించి ధనప్రవాహం పారుతుంటే,మద్యం సైతం ఏరులై పోటీపడుతుందనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.ఇదిలాఉంటే వేలకోట్ల రూపాయలతో దళితబంధు పథకాన్ని తెచ్చి,అదే నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టడం,చేనేతబంధు,నూతన రేషన్ కార్డులు ఇవ్వడం,రెండవ విడత గొర్రెల పంపకాన్ని చేపట్టడం,ఆగిపోయిన బకాయి బిల్లులను వెంటనే మంజూరుచేయడం చూస్తుంటే ఏంజరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడుతుందనడంలో నిజంలేకపోలేదు.కేవలం ఇద్దరువ్యక్తుల మధ్య జరిగే పోటీవలన యావత్తు ప్రజానీకం అభివృద్ధికి ఆమడదూరంలో వుండాల్సిందేనా?అనే అనుమానం కలుగకమానదు.ఈ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చేబడితే హర్షించేవారు.కానీ కేవలం ప్రజాధనాన్ని ఒకేఒక నియోజకవర్గానికి కేటాయించడం శుభపరిణామం అనిపించుకోదు.

రాష్ట్రప్రజలు నమ్మి అధికారాన్ని ఇచ్చినప్పుడు అన్నిప్రాంతాల ప్రజలకు సమన్యాయం చేయాల్సిన బాధ్యత కేవలం పాలకపక్షాలపైనే ఉంటుంది.కావున ఆదిశలో పయణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.లేకపోతే ఎప్పుడో ఒకప్పుడు జనాగ్రహానికి బలికాకతప్పని పరిస్థితి ఏర్పడుతుంది.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి వారు ప్రవేశపెట్టిన పలు సంక్షేమ,అభివృద్ధి పథకాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు పరచాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే అక్కడే చేపట్టే కార్యక్రమాలకు చరమగీతంపాడాలి.ఈ ఒరవడిని ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రజాస్వామ్య విధానానికి తీరనిమచ్చగా ఏర్పడుతుంది.అలాగే రాష్ట్రంలో మరెన్నో సమస్యలు విజయతాండవం చేస్తున్నాయి.అందులో ముఖ్యంగా నిరుద్యోగసమస్య.ఈమధ్య రాష్ట్రక్యాబినెట్ సమావేశం ఏర్పరచి,వివిధ విభాగాలలో గల ఖాళీలను గుర్తించారు.అతిత్వరలో నియామకాలు పడతామనేవి కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నాయి.కావున ఆచరణలో అమలుపరచాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఎంతైనా ఉన్నది. గతంలో గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎన్నికలసమయంలో అప్పటికప్పుడు వరదబాధితులకు పదివేలనగదును బ్యాంకుఖాతాలో జమచేయడం,దుబ్బాక నాగార్జున సాగర్ ఉపఎన్నికల సమయంలో ప్రత్యేకంగా ఆయానియోజకవర్గాలకు వరాలు ప్రకటించడం,మహబూబ్ నగర్,రంగారెడ్డి,హైదరాబాద్ మరియు వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నికలలో జరిగినతీరు అంతా శుభపరిణామం అనిపించుకోదు.అభివృద్ధికి పూనుకోవడం అనేది మంచిదే అయినప్పటికీ ఆయాసందర్భాలలో కొన్నిప్రాంతాలకే పరిమితంచేయడం అనేది,మిగతాప్రాంతాల అభివృద్ధికి దూరంచేయడం అవుతుంది.పెరుగుతున్న శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి మూలంగా యువత చాలా రాజకీయచైతన్యం అవుతూ,ప్రతివిషయాన్ని పరిశీలిస్తూ వస్తున్నారు.కావున పారదర్శకమైన పద్ధతిలో నిష్పక్షపాతంగా పాలనగావించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

ప్రస్తుతం ఒక్క హుజురాబాద్ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయవిశ్లేషకుల అంచనా ప్రకారం చరిత్రలోనే కనీవినీ ఎరుగనిరీతిలో అత్యధికంగా ధనాన్ని ఖర్చుపెట్టబోతున్నారని అభిప్రాయపడుతున్నారు.ఎన్నికల నోటిఫికేషన్ రాకమునుపే ఎవరికివారు తమ ప్రచారకార్యక్రమాలను నిర్వహిస్తూ జాతరలను తలపెడుతున్నారు.నోటిఫికేషన్ వచ్చినతర్వాత పరిస్థితులు ఎలాఉంటాయో ఊహకి అందడం లేదనడంలో ఎలాంటి ఆశ్చర్యమక్కరలేదు.ఈ నియోజకవర్గంలో ప్రధానంగా పోటీఅనేది తెలంగాణ రాష్ట్రసమితి మరియు భారతీయ జనతాపార్టీ మధ్యనే ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే.కానీ ఇందులో గెలిచినపార్టీ 2023లో జరిగే శాసనసభ ఎన్నికలలో రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.అందుకే ఈపోటీని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశం ఉన్నది.

రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే వచ్చేఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశం ఉన్నది.ఈటెల బీజేపీలోకి వెళ్లడం,గతంలోనే విభిన్న పార్టీల సీనియర్ నాయకులురావడం,బండి సంజయ్ సారథిగా బాధ్యతలు తీసుకున్నక రెట్టింపు ఉత్సాహంతో అధికారం చేపట్టడానికి ప్రణాళికలు రచించడంలో నిమగ్నంకావడం,ఈ మధ్యనే కాంగ్రెస్ పార్టీ సైతం పీసీసీ పగ్గాలను యువతరానికి చెందిన రేవంత్ రెడ్డికి అప్పగించడం,పార్టీ పునర్నిర్మాణానికి,బలోపేతం చేసేపనిలో నిమగ్నం అవుతూ ఎప్పటికప్పుడు ప్రభుత్వపాలనను దూషిస్తూ వివిధ కార్యక్రమాలకు పూనుకుంటున్నారు.ఈ మధ్యనే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కూతురు షర్మిల వైఎస్ఆర్ తెలంగాణ అనే పార్టీని ప్రారంభించి ఎన్నికలబరిలోకి రాబోతుంది. ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ పొంది,బహుజనులకు రాజ్యాధికారం అనే నినాదంతో మాయావతిపార్టీ అయినా బి.ఎస్.పి లోకి వెళ్లి రాష్ట్రంలో ఆపార్టీకి నాయకత్వం వహించబోతున్నారు.ఇంకా తెలంగాణ జనసమితి మరియు వామపక్ష పార్టీలు,అధికారపార్టీ అయిన తెలంగాణ రాష్ట్రసమితి ఎవరికివారు తనదైన శైలిలో ప్రణాళికలు రచించుకుంటూ ఉంటే,తీన్మార్ మల్లన్న టీం,బీసీనేత ఆర్ కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ ఎవరికివారు ప్రజాసమస్యల పేరిట ఉద్యమాలు చేస్తూవస్తున్నారు.వీటన్నింటిని చూస్తుంటే ఈదఫా ఎన్నికలు ఆసక్తిగా మారే అవకాశాలు కనబడుతున్నాయని చెప్పవచ్చు.

ఏదిఏమైనప్పటికీ రాష్ట్రంలో గల మేధావులు,రచయితలు,కవులు,కళాకారులు, పార్టీలకతీతంగా ప్రజాసమస్యలపై పోరాడే ప్రతిఒక్కరు ఏకతాటిపైకి వచ్చి ప్రజలలో రాజకీయ చైతన్యం తేవడానికి తమదైన శైలిలో పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ఎలాంటి రాజకీయపార్టీల ఆకర్షణకు దారితీయకుండా,పదవులకు సంఘాలను తాకట్టుపెట్టి,సమాజానికి ద్రోహం చేయకుండా,ఏలాంటి స్వార్థప్రయోజనాలకు పాల్పడకుండా ముందుకు నడవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నది.

నిస్వార్థపూరిత పాలనజరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యంరావాలి,ప్రతిఒక్కరికి రాజ్యాంగంపట్ల అవగాహన,హక్కులు,విధుల గురించి తెలిసి ఉండాలి.సమాజంలో ఎవరిజనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని?జరగాల్సిన అభివృద్ధి ఎంత?ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి?తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలాఉంది?ఎక్కడ అన్యాయం జరుగుతుంది?వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి?ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి?ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి?ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి?సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి?ఇలా పలురకాల అంశాలపట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు,రాజ్యాంగంపట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు,పాఠశాల విద్య నుండి వారివయసుకు తగినట్లుగా ప్రతితరగతిలో పొందుపరిచి,ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసేవిధంగా బోధనకొనసాగాలి.అలాగే ప్రసారసాధనాల ద్వారా ప్రతిఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.శాస్త్ర,సాంకేతిక రంగాలలో వస్తున్నా పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతిఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా,ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చుపెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

సమాజంలో అధికశాతంలో చదువుకున్న యువతఉన్నది.ప్రతిఒక్కరివద్ద స్మార్ట్ ఫోన్ ల సౌకర్యం ఉండి,అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెసులుబాటున్నది. అలాంటి వనరుల్ని కాలక్షేపంకోసం వెచ్చించకుండా,రోజులో కొంతసమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను,స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్తలు,సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవితచరిత్రలను,వర్తమాన అంశాలు,వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబసభ్యులతో చర్చిస్తూ,చైతన్యము అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు,రచయితలు,కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు.పుస్తకపఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు.కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తకపఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు.ఇలాగైతే భవిష్యత్ లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నది. కావున పిల్లలకు పుస్తకపఠనంపై ఆసక్తికనబరిచే కార్యకలాపాలకు పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ప్రస్తుతం ప్రతిగ్రామంలో యువత గల్లీకో లీడర్ గా చలామణవుతూ రాజకీయనాయకులకు అనుచరులుగా మారుతున్నారు.కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ,ఒకరిపై మరొకరు పగలు,ప్రతీకారాలు ఏర్పరచుకొని విభిన్నరకాల సమస్యలబారిన పడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు.రాజకీయాలపట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతూ,నిస్వార్థ,నిష్పక్షపాత,అవినీతిరహిత సమాజానికి దోహదపడే నాయకులచెంతకుచేరి బలంచేకూర్చేవిధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రజాస్వామ్య పాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం,ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయాల్సిన అవసరం ఉన్నది.అలాగే "అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెత మాదిరిగా ప్రతిఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది.కావున ఆధోరణిలో అడుగులువేయాలి.ఎప్పుడైతే సమాజంలో ప్రతిఒక్కరికి రాజకీయచైతన్యం కలిగి తమహక్కుల సాధనలో పోరాటపటిమనుచూపుతూ,అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తంచేస్తూ, నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగేవిధంగా,అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా పాటుపడుతూ యువత ముందుకుసాగాలి. ఏ పని అయినా ముందుగా ఒక్కఅడుగుతోనే ప్రారంభమవుతుంది.ఆదిశగా పయనించి విజయం సాధించాలని కోరుకుందాం.

**డా.పోలం సైదులు,**
**9441930361.**

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి: హెూంమంత్రి మొహమూద్ అలీ

మేడిపల్లి, జూలై29 (ప్రజాపాలన ప్రతినిధి) :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలనీ తెలంగాణ రాష్ట్ర హెూంశాఖ మంత్రివర్యులు మొహమూద్ అలీ పేర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో జరిగిన లక్ష వృక్షార్చన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హెూంమంత్రి మొహమూద్ అలీ, కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, డీజీపీ మహేందర్ రెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ,టీఎన్ఎన్ఎఫ్ దో(బియల్, రాచకొండ సీపీ మహేష్ భగవత్, సీసీఎఫ్ అక్బర్, అడిషనల్ కలెక్టర్ జాన్ సామ్ సన్, పోలీస్ హెూసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వాతి లక్రా, స్టెఫీన్ రవీంద్ర, రక్షితా కృష్ణ మూర్తి తదితరులు విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ముందు చూపుతో 2015 సంవత్సరంలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని అప్పటి నుండి మన తెలంగాణలో విస్తారంగా అడవులు పెరిగినయని, కరోనా క్లిష్ట పరిస్థితుల్లో ఆక్సిజన్ గురించి ఎంత ప్రాబల్యమైయిందో తెలియజేస్తూ అడవుల ఆవశ్యకతను గురించి వివరించారు. అడవులు సమృద్ధిగా పెంచినచో సకాలంలో వర్షాలు పుష్కలంగా కురిసి విరివిగా పంటలు పండుతాయని, ఈ రోజు కమిషనరేట్ ప్రాంగణంలో 40 వేల మొక్కలు పెట్టడం జరిగిందని మిగిలిన 60 వేల మొక్కలు కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. కమిషనరేట్ కొరకు స్థలం ఇచ్చిన మేడిపల్లి రైతులకు మిగిలిన భూమిలో హెచ్ఎండిఏ లేదా మున్సిపల్ కార్పోరేషన్ చే లే-అవుట్ చేసి వారికి న్యాయం చేస్తామని పనులు కూడా త్వరలో కార్యరూపం దాల్చుతాయని సభాముఖంగా తెలియజేసినారు. ఈ



కార్యక్రమంలో కమిషనర్ ఎం.శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్తేరు అనిత,డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పోచారం మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి, సీఐ అంజిరెడ్డి, పాటల రచయిత అనంత్ శ్రీరామ్, మ్యూజిక్ డైరెక్టర్ అనూఫ్ రూబెన్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పోలీస్ అధికారులు %డ% సిబ్బంది, నాయకులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3,362 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

ఇబ్రహీంపట్నంతేదీ జులై 29 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్న నియోజకవర్గం యాచారం మండలకేంద్రంలోని సాయిశరణం ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన రేషన్ కార్డుల మరియు కళ్యాణలక్ష్మీ-షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 593 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మరియు 73 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ-షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 3,362మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందచేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య , జడ్పీటీసీ చినొలజంగమ్మ,సహకార సంఘ%శీ% చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ యాదయ్య, తహసీల్దార్ నాగయ్య, తెరాస మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాషా మండలంలోని గ్రామాల సర్పంచ్లు,ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవం

మేడిపల్లి, జూలై29 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్ద గల శ్రీ హెల్త్ కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్ పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు వేముల సంతోష్ రెడ్డి, బోడుప్పల్ టీఆర్ఎస్ నాయకులు మోదుగుల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వాహకులకు సూచించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు నరసయ్య, డాక్టర్లు శ్రీనివాస్, రవితేజ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో మృతి చెందిన కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన తెలుగుదేశం నాయకులు



మధిర, జులై 29, ప్రజాపాలన ప్రతినిధి:మున్సిపాలిటీఇటీవల కరోనా వ్యాధితో మృతిచెందిన మధిర ఎస్సీ కాలనీ వాస్తవ్యులు తెలుగుదేశం క్రియాశీల నాయకులు శ్రీ గద్దల కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాప సానుభూతిని తెలియజేసి పార్టీకి అందించిన సేవలు కొనియాడి కోటేశ్వరరావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అని ప్రకటించి వారి సతీమణి కి పదివేల రూపాయల 10,000 ఆర్థిక సహాయం అందజేసిన తెలుగుదేశం నాయకులు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మధిర పట్టణ , మధిర రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, మార్నీడు పుల్లారావు పట్టణ టీడీపీ సెక్రటరీ వీరమాచినేని శ్రీనివాసరావు, మధిర మున్సిపల్ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు జగన్మోహన్రావు మాజీ కౌన్సిలర్ గూడెల్లి నాగేశ్వరరావు , వంగాల రామకోటి మేడేపల్లి రాణి మేడా వెంకటేశ్వరరావు నాయకులు,అభిమానులు గద్దల ప్రకాశరావు ,గట్టిగుండె జయరాజు ,దారుమళ్ళ మాణిక్యాల రావు చటారి సీతమ్మ, దారుమళ్ల ఇందిర, ఎడవల్లి నాగభూషణం,గద్దల ఆనందరావు ,గద్దలఏసోబు,చిర పంగి ఆశీర్వాదం, ఎడవల్లి శ్రీధర్,చిరపంగి కిరణ్,చటారి నతానియేలు ,చటారి ముసిలి, చటారి నాగేంద్ర,చటారి స్వామి, ప్రసాద్, గద్దల సుందరరావు వాసిరెడ్డి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాల పంపిణీ



పరిగి,29 ప్రజాపాలన ప్రతినిధి :వికారాబాద్ జిల్లా ,దోమ మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ లో ఎంపీటీసీ బంగ్లా అనిత యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ బంగ్లా అనిత మాట్లాడుతూ కరోనా వైరస్ నేపథ్యంలో విద్యార్థులు ఇంటి దగ్గర ఉండి చదువుకునే రోజులు వచ్చినందు వలన ప్రతి ఒక్క విద్యార్థి ఇంటి దగ్గర శ్రద్ధ తో ఆన్లైన్ క్లాసుల్లో పాల్గొనీ విద్యను అభ్యసించాలని ఎంపీటీసీ అనిత యాదయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నిర్మల ఉపాధ్యాయులు రమేష్, గోవర్ధన్, పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు అవగాహన సదస్సు నిర్వహించిన చందానగర్ పోలీసులు

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలోన ప్రజలకు చందానగర్ పోలీస్ అధికారులు ఎస్ ఐ వెంకటేష్ పోలీస్ సిబ్బంది సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య కాలనీ అధ్యక్షులు భేరీ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు ఫోన్ లో వచ్చే మెసేజ్ లు ద్వారా మీకు బహుమతులు ఇస్తామని ఫలానా హెూటల్ కి రమ్మని పిలుస్తారు అక్కడ మాయమాటలు చెప్పి మనతో డబ్బులు కట్టించుకుంటారు దయచేసి ఇలాంటి మోసాలకు గురి కాకండి కొత్త నంబర్ తోని వచ్చే మెసేజ్ లు గాని మేం ఫలానా బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నాను అని మీ ఓటీపీ చెప్పమని అడిగిన వారికి రెస్పాండ్ కాకుండా ఎవరికీ మన పూర్తి పాస్వర్డ్ గాని బ్యాంక్ డీటెయిల్స్ కానీ అకౌంట్ గాని ఆధార్, గాని డెబిట్ కార్డ్ నెంబర్ క్రెడిట్ కార్డ్ ఓటిపి నెంబర్లు గాని ఎవరు అడిగినా ఇవ్వకూడదు ఇవ్వడం వల్ల మన అకౌంట్లో నుంచి సైబర్ నేరగాళ్లు డబ్బు ఆన్లైన్ ద్వారా వి డ్రా చేసుకుంటారు కాబట్టి ప్రజలు జాగ్రత్తగా ఉండి ఆన్లైన్ మోసాలకు గురి కుండా ప్రతి ఒక్కరు అలర్ట్ గా ఉండాలని చందానగర్ పోలీస్ సిబ్బంది అవగాహన కలిగించారు ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ గుల్మొహర్ పార్క్ బాల్రాజ్ సాగర్, శివ, చింటూ, చంద్రశేఖర్, రాజు, కృష్ణ, అశోక్, మోహన్, యువరాజ్, దేవదాస్, మాధవ్, శివ కుమార్, యశ్వంత్, రఘు, జై వేలు, మాసయ్య, యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 3,362 నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం తేదీ జులై 29 ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండలకేంద్రంలోని సాయిశరణం ఫంక్షన్ హాల్లో జరిగిననూతన రేషన్ కార్డుల మరియు కళ్యాణలక్ష్మీ-షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై 593 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మరియు 73 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ-షాదీముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 3,362మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందచేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుఖన్య , జడ్పీటీసీ చినోలజంగమ్మ,సహకార సంఘ%శీ% చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ యాదయ్య, తహసీల్దార్ నాగయ్య, తెరాస మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బాషా మండలంలోని గ్రామాల సర్పంచ్లు,ఎంపిటిసిలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నుండి స్వయం ఉపాధి అందజేసిన ఎంపీపీ



ఇబ్రహీంపట్నం తేదీ జులై 29 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ. పి కృపేష్ . ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ నుండి స్వయం ఉపాధి కొరకు ఒంటరి మహిళల పథకం కింద గౌరవ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి . సహకారం తో . పి ఇందిరకు భర్త మరణించినందున స్వయం ఉపాధితో కుటుంబాన్ని పోషించడం ఒక్క లక్ష రూపాయలురుణం ఈరోజు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ బాబు కార్యాలయ సిబ్బంది నరేందర్ భాను ఇతరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికీ కృషి: సర్పంచ్ కె రాజిరెడ్డి




పరిగి 29 జులై ప్రజా పాలన ప్రతినిధి ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని దోమ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి అన్నారు.గురువారం దోమలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పాఠశాల ఛైర్మెన్ ఎండీ.గౌస్ ప్రధానోపాధ్యాయులు జయమ్మ తో కలిసి పంపిణి చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తుతున్న విద్యా బోధనతో పాటు పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షం వస్తే పాఠశాల ఆవరణలో నీరు నిల్వకుండా చర్యలు తీసుకోని కిచెన్ షెడ్ నిర్మాణం పాఠశాల ప్రహరీకీ గేట్ ఏర్పాటు వంటి సమస్యలు చైర్మన్,హెచ్.ఎంలు సర్పంచ్ దృష్టికి తేగా వాటిని పరిష్కరిస్తామని,త్వరలోనే పనులు ప్రారంభం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు బెస్త లక్ష్మణ్, ఉపాధ్యాయురాలు శోభ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఔను.. ఇద్దరిదీ ఫెవికాల్ బంధమేనా..?

హైదరాబాద్, జూలై 29, :కృష్ణా నదీ జలాల విషయంలో ఏపీ తెలంగాణాల మధ్య ఎంతటి రాజకీయ రచ్చ జరిగిందో అందరికీ తెలిసిందే. తెలంగాణా మంత్రులు అయితే హద్దులు మరచి మరీ జగన్ ని తూలనాడారు. వైసీపీ మంత్రులు కూడా ఇవతల వైపు చిటపటలాడారు. ఇక కేసీఆర్ తన మంత్రి వర్గ సమావేశాల్లో జగన్ మీద ఘాటుగా కామెంట్స్ చేశారు అన్న వార్తలు వచ్చాయి. మరో వైపు జగన్ కూడా తన మంత్రులతో కేసీఆర్ సర్కార్ తీరుపైన తీవ్ర అసహనం వ్యక్తం చేశారని ప్రచారం జరిగింది. కట్ చేస్తే ఇపుడు కృష్ణా, గోదావరి జలాల పెత్తనం కేంద్రం చేతుల్లోకి వెళ్ళిపోయింది. ఆ తరువాత అటూ ఇటూ కూడా సైలెంట్ అయ్యారు. ఇక తాజాగా ఏపీ సర్కార్ నాడు నేడు పేరిట రూపొందిచ్చిన సాఫ్ట్ వేర్ కావాలని తెలంగాణా ప్రభుత్వం కోరడమే తరువాత ఏపీ సర్కార్ ఓకే అనేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు రూపొందించిన సాఫ్ట్ వేర్ బాగుందని, తాను ఉపయోగించుకుంటామని ఏపీని తెలంగాణా పెద్దలు కోరారు. దానికి సై అంటూ అనుమతించడం అంటే నిజంగా రెండు వైపులా మంచి సంబంధాలే నడుస్తున్నాయి అనుకోవాలి. పైగా ఏపీ సర్కార్ కి ఇది ఒక విధంగా కితాబే. ఏపీలోని విపక్షాలు ఏవీ కూడా జగన్ ప్రభుత్వం అభివృద్ధి మీద అసలు దృష్టి పెట్టడం లేదు అంటూ విమర్శలు చేస్తున్న వేళ ఏపీయే బెస్ట్ అన్నట్లుగా కేసీఆర్ సర్కార్ సాఫ్ట్ వేర్ కోరడం అంటే అది మెచ్చతగినదే.ఏపీ తెలంగాణాలు ఒకనాడు ఉమ్మడి ఏపీలో భాగమే. ప్రజల ఆలోచనలే కాదు, పాలకుల ఆలోచనలు కూడా ఒక్కలాగానే ఉంటాయని చెప్పాలి. ఇక ఒక చోట అభివృద్ధి జరిగితే రెండవ వైపు వారు కూడా దాన్ని కోరడమూ సహజం. ఇక కేసీఆర్ రెండు తడవలుగా సీఎం గా ఉన్నా జగన్ తొలిసారి ముఖ్యమంత్రి అయినా కూడా ఇద్దరి ఆలోచనలు దాదాపుగా ఒక్కటే. తామే ఎక్కువ కాలం సీఎంలుగా ఉండాలన్నదే కోరిక. పైగా ఇద్దరికీ ఉమ్మడి శతృవులుగా బీజేపీ, కాంగ్రెస్ ఉన్నాయి. ఇద్దరూ కూడా ఈ పార్టీలకు దూరంగానే ఉంటారు. అవసరార్థమే కేంద్ర ప్రభుత్వంతో రిలేషన్స్ పెట్టుకుంటారు. ఇద్దరికీ ఒకరి తోడు మరొకరికి అవసరం అని తెలుసు. ఇక ఇద్దరూ కూడా ఒకరిని మరొకరు దెబ్బతీయాలని అనుకోరు. ఎందుకంటే ఆ ప్లేస్ లో మూడవ వారు వస్తే ఇద్దరికీ ఇబ్బందే కాబట్టి.సరే కృష్ణా జలాల విషయంలో ఇద్దరు ముఖ్యమంత్రులు కలసి మాట్లాడుకోవాలని అంతా కోరారు. ఇక ఈ ఇద్దరు మంచి మిత్రులు అని విపక్షాలే కాదు, స్వయాన జగన్ సోదరి షర్మిల కూడా ధృవీకరించారు. మరో వైపు చూస్తే ఈ బంధం వారి రాజకీయాలకు, వ్యక్తిగత విషయాలకు మాత్రమే ఎక్కువగా ఉపయోగపడుతుంది తప్ప ప్రజల కోసం కాదు అన్నదే మేధావుల భావన. ఇక కేసీఆర్ అయినా జగన్ అయినా రెండు వైపులా ఉన్న ప్రజల కోసం ఆలోచించి శాశ్వతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుడితేనే వారి పేరు కలకాలం నిలుస్తుంది. అంతే తప్ప బయటకు కొట్టుకుంటూ లోపల కౌగిలించుకుంటూ ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసే పాలిటిక్స్ చేస్తే మాత్రం జనాలు కూడా ఏదో రోజున అర్థం చేసుకుంటారు అన్నది నిజం అంటున్నారు.

## కార్పొరేటర్ రాగం చొరవతో నిలిపి వేసిన బిహెచ్ఇల్ ప్రహరీ గోడ నిర్మాణం

శేరిలింగంపల్లి, ప్రజాపాలన ప్రతినిధి : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడాట్రేడ్ సెంటర్ దగ్గర బిహెచ్ఇల్ వారు నిర్మిస్తున్న ప్రహరీ గోడ నిర్మాణం వాళ్ళ పరిధి దాటి 25 మీటర్లు ముందుకు జరిగి కడుతున్నారని తెలియటంతో స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హుటాహుటిన అక్కడికి చేరుకుని బిహెచ్ఇల్ అధికారులతో మాట్లాడటంతో వాళ్ళు అక్కడికి చేరుకున్నారు, అక్కడికి చేరుకున్న బిహెచ్ఇల్ అధికారులకు స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గతంలో 2001లో కౌన్సిలర్ గా ఉన్నప్పుడు అప్పుడు ఉన్న అధికారులతో తాను ఏర్పరచిన హద్దులను చూపించి వారికి అక్కడ ఉన్న వాస్తవ సమాచారాన్ని వివరించారు, దీనికి స్పందించిన అధికారులు మేము దీనిని పూర్తిగా తెలుసుకున్నకే నిర్మాణం చేపడుతామని అప్పటి వరకు పనిని నిలిపివేస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఇల్ అధికారులు ఏజిఎం గంగారం,డిజీఎం శశికిరన్, చంద్రశేఖర్, సీనియర్ ఇంజనీర్ నారాయణ రెడ్డి, వటౌన్ ప్లానింగ్ అధికారి విశాల్ హుడాట్రేడ్ సెంటర్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,కోటేశ్వరరావు, ప్రభాకర్,కుమార్, పాండురంగయ్య, శ్రీనివాస్ రమణమని,సుమన్, భీమయ్య, బుచ్చిరెడ్డి, మహేష్ గౌడ్, సందయ్య నగర్ బస్తీ కమిటీ అధ్యక్షులు బసవయ్య, గోపినగర్ బస్తీ కమిటీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, పట్లోళ్ల నర్సింహారెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వరి విత్తనాలు వేయటం జరిగింది

మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: మల్లారం మరియు సిరిపురం గ్రామంలో వరివిత్తనాలను నేరుగా దమ్ము లో వెదజల్లే పద్ధతి మరియు డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేసే వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి, రైతులకు ఈ పద్ధతుల వలన పాటించవలసిన మెలుకువలు, తగు సూచనలను గురించి మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు వివరించడం జరిగిందిసాంప్రదాయ వరి సాగు లో నారు పోయడం, నాట్లు వేయడం మరియు కూలీల అవసరం కలదుకానీ వెదజల్లే పద్ధతి లో కూలీ ఖర్చు, నారు ఖర్చు మరియు సమయాన్ని అధిగమించవచ్చు..మన ప్రాంతానికి అనువైన వంగడాలు.దీర్ఘకాలిక రకాలు150 రోజులు సాంబ మసూరి, సిద్ధిమధ్య కాలిక రకాలు వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలుస్వల్ప కాలిక రకాలు తెలంగాణ సోన 15048విత్తే సమయంజులై 10 లోపు విత్తనం చల్లుకోవాలివిత్తన మోతాదు

సాంప్రదాయ పద్ధతిలో ఎకరాకు 25 కేజీల విత్తనం అవసరం కానీ ఈ పద్ధతిలో కేవలం 8 నుంచి 12 కేజీల విత్తనం సరిపోతుంది.ఈ విధానంలో విత్తన ఖర్చు తగ్గించవచ్చు..విత్తన శుద్ధి ప్రాముఖ్యత మరియు అనుసరించే విధానం.

విత్తన శుద్ధి తో నేల ద్వారా సంక్రమించే తెగుళ్లను, చీడపీడలను నిరోధించడవే కాకుండా మొలకశాతాన్ని పెంచవచ్చుఅదేవిధంగా లీటర్ నీటికీ 1 గ్రా కార్బండిజమ్ కలిపి ఆ మిశ్రమంలో విత్తనాన్ని ఉంచి 24 గంటలు మండే కట్టి ఆ తరువాత విత్తనం ముక్కు పగలగానే దమ్ము చేసిన వరి పొలంలో చల్లాలి.ఎరువుల యాజమాన్యం సాధారణంగా నత్రజని ఎరువులను దమ్ము లో,పిలక దశ లో,చిరుపొట్ట దశ లో వేసుకోవాలి.భాస్వర ఎరువులను మొత్తం దమ్ము లో వేయాలి.పోటాష్ ఎరువులను దమ్ములో సగం, అంకురం దశలో మిగతా సగం వేయాలి.ఎకరాకు 60-20-16 కేజీల వాడవలసి ఉంటుందికలుపు యాజమాన్యం .ప్రధాన పొలంలో విత్తనాన్ని జల్లిన వెంటనే 1 నుంచి 2 రోజుల వ్యవధిలో పైరజోసల్ఫ్యురాన్ 80 గ్రా 200 లీటర్ నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయడం ద్వారా కలుపు సమస్యను అధిగమించవచ్చు.15 నుంచి 20 వ్యవధిలో గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు సైహాలోఫాప్ బ్యుటైల్ 400 మిలీఎకరాకుపిచికాచేయాలి. నీటియాజమాన్యం.వరి పంటకు



చిరుపొట్ట దశ నుంచి గింజ గట్టి పడే వరకునీటితడులుఇస్తూఉండాలి.సస్యరక్షణ.సాధారణంగా పిలక దశ లో కాండం తొలిచే పురుగు సమస్య వుంటుంది కావున వాటి నివారణ కు కోరాజిన్ 0.3 మిలీ/లీ నీటిలో కలిపి పిచికారీ చెయ్యాలి.సుడి దోమ నివారణ కు బ్యుప్రోఫ్యూసిన్ 600 మిలీ 200 లీ నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చెయ్యాలి.ఈ విధానంలో సాగు చేయడం ద్వారా రైతులకు సుమారు 7500 రూ వరకు ఖర్చు తగ్గుతుంది, నీటి వినియోగాన్ని 30-35% శాతాన్ని తగ్గించవచ్చు , 10 నుంచి 15 రోజుల ముందుగా పంట కోతకు వస్తుంది మరియు 5 నుంచి 8 శాతం అధిక దిగుబడులు సాధించవఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి %గాూణచీఖ% శ్రీనివాసరావు , వ్యవసాయ విస్తరణ అధికారి%గాజుూ%వంశీ కృష్ణ సాయి, మల్లారం గ్రామ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ మందడపు రామకృష్ణ, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.




# డ్రా పద్ధతిలో 38 మంది ఎంపిక

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.కోటాజీ**

వికారాబాద్ బ్యూరో 29 జూలై ప్రజాపాలన : గిరిజన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆర్.కోటాజీ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ పౌసుమి బసు కలెక్టర్ కార్యాలయంలో డ్రా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బెస్ట్ అవైలబుల్ స్కూల్ 2021- 22 పథకం ద్వారా 3వ, 5వ 8వ తరగతులలో అడ్మిషన్ కొరకు 46 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. 38 సీట్లకుగాను జిల్లా కలెక్టర్ స్వయంగా లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. మూడవ తరగతికి 8 మంది బాలికలు, 10 మంది బాలురు. 5వ తరగతికి 7 మంది బాలికలు, 8 మంది బాలురు. 8వ తరగతికి 5 మంది బాలురు మొత్తం 38 మంది ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన విద్యార్థులు సెంట్ జూడ్స్ హై స్కూల్ వికారాబాద్, కెవిఎం హైస్కూల్ కుల్కచర్ల పాఠశాలలో ఉచిత రెసిడెన్సియల్ విద్యను అందించబడునని తెలిపారు.



# పర్మిషన్ లేని నిర్మాణాల తొలగింపు

జగిత్యాల, జులై 29 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణంలో ని పలు చోట్ల పర్మిషన్ లేకుండా కట్టిన నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ తేజస్విని, తొలంగించారు. మున్సిపల్ పరిధి లోని ధన్వంతరి నగర్, కొత్త హనుమాన్ వాడ లో పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను గుర్తించి తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు జరపవద్దని ఎలాంటి అక్రమ కట్టడాలు కట్టిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆమె వెంట మున్సిపల్ సిబ్బంది అరుణ్ ఉన్నారు.

# విఫణి ధరలకంటే ఎక్కువ లాభాలు రావాలి: జిల్లా కలెక్టర్ పౌసుమి బసు




వికారాబాద్ బ్యూరో 29 జూలై ప్రజాపాలన : రైతులకు విఫణి ధరలకంటే ఎక్కువ లాభాలు వచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు అన్నారు. అనంతగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ద్వారా కంపెనీకి లాభాలతో పాటు రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. గురువారం మోమిన్ పేట పట్టణంలోని రైతు ఉత్పత్తిదారుల కంపెనీలో కంపెనీ అభివృద్ధిపై డైరెక్టర్ లు, సీసీలు, ఏపీఎం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు అధిక లాభాలు అర్జించే విధంగా పొలంలో విత్తనాలు నాటడం నుండి పంట కొనుగోలు వరకు అన్ని విధాలుగా సహకరించి, పంట సేకరించాలని సూచించారు. ఈ కంపెనీ పూర్తిగా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని ప్రభుత్వ పరంగా కొంత సమయం వరకు సహకారంతో పాటు కొన్ని నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. రేపు ఈ స్థానంలో నేను ఉన్నా లేకున్నా కంపెనీ మనుగడకు అందరు కృషి చేయాలని సూచించారు. ఏపీఎం లు, సీసీ లు క్షేత్ర స్థాయిలో రైతులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని కంపెనీలో ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పించాలన్నారు. కంపెనీ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని కంపెనీ ద్వారా జరిగే ప్రయోజనాలు వివరించి ఎక్కువ మంది కంపెనీలో సభ్యులుగా చేర్పించాలన్నారు. ఏరువాక రైతు సేవా కేంద్రంలో గల వ్యవసాయ పరికరాలను సీజనల్ గా రైతులకు అద్దెకు ఇచ్చి కంపెనీ ఆదాయం పెంచాలన్నారు. రైతుల ద్వారా కొనుగులు చేసిన పంటలకు సంబంధించిన చెల్లింపులన్నీ ఆన్ -లైన్ ద్వారా నిర్వహించాలని సూచించారు. మార్కెట్ డిమాండ్ ప్రకారం ప్రతి రోజు ధరలను ఫిక్స్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ డిఓ కృష్ణన్, డీపీఎం శ్రీనివాస్, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి పెంటయ్య, హార్టికల్చర్ అధికారి అబ్దుల్ ఏపీఎం లు, సీసీ లు, కంపెనీ చైర్మన్ లక్ష్మి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# మధిర మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న భట్టి విక్రమార్క



మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి:పట్టణ,మండలం లోని పలు కార్యక్రమాల్లో మధిర శ్యాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క గారు పాల్గొన్నారుమధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిశోర్ మాతృమూర్తి, సూరం శెట్టి నాగభూషణం సతీమణి ఉషారాణి దిశ దినఖర్మ కు హాజరుఅయి సూరం శెట్టి ఉషారాణి ఛీ త్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు,అలాగే మధిర పట్టణంలో 19 డివిజన్ అధ్యక్షుడు బానోతు రమణ సతీమణి బానోతు కృష్ణకుమారి దశ దిన కర్మలో పాల్గొనే నివాళులర్పించారుఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పారీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్త, మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర మున్సిపల్ కౌన్సిలర్లు, కోన దనికుమార్,మునుగోటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్.అది మూలం శ్రీనివాసరావు,మొదలుగువారు పాల్గొన్నారు..

# రైతు వేదిక, నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్, జడ్పీ చైర్మన్ దావావసంత



జగిత్యాల, జులై 29 (ప్రజాపాలన ప్రతినిధి): రురల్ మండలం చలిగల్ క్లస్టర్ గ్రామ రైతువేదికను ప్రారంభించి జిల్లా రూరల్ మండల నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ పంపిణీ చేసినారు. ఇటీవల మొరపల్లి గ్రామానికి చెందిన రైతు ఎడమల నాగరాజు మరణించగా వారి కుటుంబ సభ్యులకు 5 లక్షల రైతు భీమా చెక్కు అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ పరిధిలో 13 రైతు వేదికలను ప్రారంభించుకున్నామని అన్నారు. ఎంపీపీ గంగారాం గౌడ్ మరణం పార్టీకి తీరని లోటని గుర్తు చేశారు. రైతులకోసం 24 గంటల కరెంట్, రైతు భీమా, రైతు బంధు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఎకరానికి సాగు నీరు, వరద కాలువను జీవనదిలా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కృషి వల్లనేనని అన్నారు. పంటలకు త్వరలోనే 90 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఈ వేధికలలో రైతుల కోసం ఎమ్మెల్యే నిధుల నుండి 13 క్లస్టర్ లలో ప్రోజక్టర్ ఏర్పాటు కు నిధులు కేటాయిస్తానని అన్నారు. అలాగే జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఇదొక గొప్ప కార్యక్రమమని రైతులు అభివృద్ధి చెందటానికి, అధికారులు రైతు వేదికలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు, మండల రైతు బంధు కన్వీనర్ రవిందర్ రెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, జిల్లా రైతు బంధు సభ్యుడు బాల ముకుందాం, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచ్ లు ఎల్లా గంగానర్సు రాజన్న, బోనగిరినారాయణ, సత్తమ్మ గంగారాం, రాజమని గంగాధర్, ఎంపీటీసీ భుపెల్లి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఎమ్మార్వో దిలీప్, ఎంపీడీఓ రాజేశ్వరి, ఏవో తిరుపతి, రైతు బంధు సమితి నాయకులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ గా లక్ష్మీప్రసన్న



ఖమ్మం జూలై 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా దోలే లక్ష్మి ప్రసన్న.వైస్ చైర్మన్ గా కొంటేముక్కల వెంకటేశ్వర్లు, నియామకం కమిటీ డైరెక్టర్స్ గానగర పోగు నాగయ్య,అజ్మీరా ఎంకన్న, జంగాల శ్రీనివాసరావు, షేక్ అబ్దుల్,నాదెండ్ల భద్రయ్య,వెంగిలిసెట్టి వెంకటేశ్వర్లు,పత్తిపాక రమేష్,దేవత అనిల్ కుమార్, నియమితులయ్యారు,లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ నాకు ఈ పదవి దక్కటం చాలా గర్వకారణమని ఈ పదవి రావటానికి కారకులైన పెద్దలు గౌరవనీయులు మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం సహాయనిది మంజూరైన చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్




జగిత్యాల, జులై 29 (ప్రజాపాలన ప్రతినిధి): రూరల్ మండల తాటిపల్లి గ్రామానికి చెందిన బొలిశెట్టి రాజేష్ కి సీఎం సహాయనిది ద్వారా మంజూరైన 3,50,000 రూపాయల విలువగల చెక్కును చలిగల్ రైతు 1వేదికలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జడ్పీ చైర్మన్ దావా వసంత అందజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, ఎఎంసి చైర్మన్ దామోదర్ రావు, మండల రైతు బంధు కన్వీనర్ రవిందర్ రెడ్డి, పిఏ సిఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, జిల్లా రైతు బంధు సభ్యుడు బాల ముకుందాం, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచ్ లు ఎల్లా గంగానర్సు, రాజన్న, బోనగిరినారాయణ, సత్తమ్మ గంగారాం, రాజమని గంగాధర్, ఎంపీటీసీ భుపెల్లి శ్రీనివాస్, రైతు బంధు సమితి నాయకులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్ నుండి తాండూర్ ప్రధాన రహదారికి మరమ్మతులు చేపట్టాలి

**వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు పట్లోళ్ళ సతీష్ రెడ్డి**



వికారాబాద్ బ్యూరో 29 జూలై ప్రజాపాలన :కొడంగల్ నియోజకవర్గం నుండి తాండూర్ వెళ్ళే ప్రధానరోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు పట్లోళ్ళ సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రను పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. పోలీసులు ఎన్ని ఆటంకాలు కలిగించిన విజయవంతంగా పాదయాత్రను పూర్తి చేసి తాండూర్ ఆర్డిఓ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు రమేష్ మహరాజ్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కృష్ణంరాజు జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు ఆమీర్ అబ్దుల్ల , షబరిరెడ్డి శ్రీను, మీర్జా, అశోక్, సింగర్ నర్సింహ, కృష్ణ బంటు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమస్య పరిష్కారానికి 15 రోజులలో పనులు ప్రారంభించకపోతే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | పరిగి | 966410714 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492417684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| ఓ.వి.దుర్గారావు | భద్రాద్రి కొత్తగూడెం | 9581872881 |
| జె.రాంబాబు | అశ్వరరావుపేట | 9505678245 |
| బి.శ్రీకాంత్ | భద్రాచలం | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | సుజాతనగర్ | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కె.సత్యం | పటాన్‌చెరు | 9866500289 |

బౌద్ధం - సోషలిజం

# సోషలిజం అంటే ఏమిటి?



- బి ఎస్ రాములు

సెల్: 8331966987

**(ఇరవై మూడవ భాగం)**

వారిలో తమను తాము పొంగిపోతూ సంబరపడుతున్నాయి. వీళ్ళంతా కలిసి తామే కార్మికవర్గం కన్నా గొప్ప కార్మికవర్గ చైతన్యం గల కవులు, కళాకారులు, రచయితలు, నాయకులు, సంస్థలు, పార్టీలుగా, ఉద్యమాలుగా సొంత డబ్బా వాయించుకుంటారు. అందుకు మీడియాతో సహా అందరూ సహకరిస్తుంటారు. నిజమైన కార్మిక వర్గం నుండి వచ్చిన వారి కార్మికవర్గ చైతన్యం గురించి వారి నాయకత్వం గురించి, పోరాటాల గురించి, రచయితల కళాకారుల గురించి వెనుకబడిన వారు అని ఇంకా కార్మికవర్గ చైతన్యానికి ఎదగకుండా తమ సెక్షనల్ థింకింగ్ నుండి కంపార్టమెంటల్ థింకింగ్ నుండి, అనుభవ వాదం నుండి బయట పడలేదని విమర్శిస్తూ తాము మాత్రం ప్రపంచ సోషలిజం, కమ్యూనిజం, మార్క్సిజం గురించి విశ్వజనీన స్థాయిలో ఆలోచిస్తున్నట్లు, ఆచరిస్తున్నట్లు ప్రచారం చేస్తుంటారు. రచనలు చేస్తుంటారు. అలాంటి పోరాట రూపాలు కూడా తీసుకుంటారు. అంతర్జాతీయ దోపిడి ముఠాల గురించి తీవ్రంగా మాట్లాడతారు.

అమెరికా, యూరప్ వంటి దేశాల్లోని ప్రభుత్వాలకు, మల్టీనేషనల్ ప్రైవేటు పారిశ్రామికవేత్తలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేస్తుంటారు. స్థానిక, ప్రత్యక్ష దోపిడిదారులను, ఆధిపత్య వాదుల సమస్త ఆధిపత్యాలకు వ్యతిరేకంగా ఉద్యమించడానికి వెనుకంజ వేస్తారు. ప్రచారంలో మాత్రం ముందుంటారు. స్థానిక ప్రత్యక్ష దోపిడిదారుల, యాజమాన్యాల వద్ద ఉద్యోగాలు, ఊడిగాలు చేస్తూ బతుకుతుంటారు. భావజాల రంగంలో, సైద్ధాంతిక రంగంలో, విద్యారంగంలో, సాహిత్య, కళ, సాంస్కృతిక, సామాజిక, ప్రజాస్వామిక, పౌరహక్కుల రంగాల్లో చేరి ఆధిపత్యం వహిస్తుంటారు. వాటిని నిర్దేశిస్తుంటారు. ఇదంతా ఎలా ఉంటుందంటే, కొడవటిగంటి కుటుంబరావు రాసిన హింస, అహింస అనే గల్పికలాగా ఉంటుంది. ఒకాయన లావుపాటి ఆయన అహింస అవసరం గురించి నొక్కి చెపుతుంటాడు. బక్క పలచని ఆయన హింస ఆవశ్యకత గురించి నొక్కి చెపుతుంటాడు. ఇద్దరూ పరస్పరం వాదించుకునే క్రమంలో అహింసే ముఖ్యం అని లావాయన బక్కపలచన ఆయన గొంతు నులిమి చంపేస్తాడు. ఇండియాలో పెటీబూర్జువాలు సామాజిక గౌరవాల్లో ప్రివిలేజ్ స్థానంలో ఉన్న వాళ్లు ఆధునిక అభివృద్ధిలో వాటా పొందుతూ బతుకుతున్న వాళ్ళు, ధనిక రైతులు, రచయితలు, కళాకారులు, మేథావులు, నాయకులు ఇలా నిజమైన కార్మికవర్గం గొంతును, నాయకత్వాన్ని నొక్కేస్తూ తామే నిజమైన కార్మికవర్గ చైతన్యంగా ముందుకు వస్తుంటారు.

ఇలా దశాబ్దాలుగా ఇండియాలో విద్యావంతులు, మేథావులు, పెటీ బూర్జువాలు, ధనిక రైతులు, మధ్యతరగతే కార్మికవర్గంగా ఊరేగుతున్నారు. లెనిన్ చెప్పిన సూత్రం ప్రకారం ఎవరైనా కార్మికవర్గం చైతన్యంతో పని చేస్తే వారంతా కార్మికవర్గమే. ఇలా అసలైన కార్మికవర్గం నుండి ఎదగాల్సిన వారిని ఎదిగించకుండా, ఎదగకుండా కార్మికేతర వర్గాలనుండి వచ్చిన వాళ్ళు తామే కార్మికవర్గంగా నాయకత్వం వహిస్తూ నిజమైన కార్మికవర్గం నుండి ఎదుగుతున్న వారిని వ్యతిరేకిస్తూ అడ్డగిస్తున్నారు. మరోవైపు తత్వ శాస్త్రంలో, వర్గదృక్పథంలో ఏమంటారంటే క్లాస్ ఇన్ ఇట్ సెల్ఫ్, క్లాస్ ఫర్ ఇట్ సెల్ఫ్ అనే రెండు తప్ప క్లాస్ ఫర్ అదర్స్ అనేది లేదని అంటుంటారు. క్లాస్ ఫర్ ఇట్‌సెల్ఫ్ అన్నప్పుడు ఏ వర్గం నుండి వచ్చారో, ఆ వర్గం ప్రయోజనాలకే పరిమితమై ఉంటారు. జీవిస్తారు అని అర్థం. మధ్య తరగతి గానీ, విద్యావంతులు గానీ, మేధావులు గానీ, కార్మికవర్గం కోసం చేసే కృషి క్లాస్ ఫర్ ఇట్ సెల్ఫ్‌లో ఇమడదు. క్లాస్ ఫర్ అధర్స్ అంటే పరోపకారం అని అర్థం. తన వర్గం కానివారికి, తన కులం కానివారికి, తన ప్రాంతం కానివారికి మానవతా విలువలతో సేవ చేయడమే క్లాస్ ఫర్ అధర్స్. ఈ పరోపకారం అనే మాటని బుద్ధుడు కన్నా పూర్వకాలం నుంచి కొనసాగుతూ వస్తున్నదే. కానీ, మార్క్సిస్టు తత్వశాస్త్ర చర్చల్లో ఎందుకో క్లాస్ ఫర్ అదర్స్ అనే పదాన్ని నిర్దాక్షిణ్యంగా ఖండించారు. వ్యతిరేకించారు. నిజానికి మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, మావో తదితరులంతా కార్మికవర్గం నుండి వచ్చినవారు కారు. మానవతా దృక్పథంతో, మానవాళికి సేవ చేయడానికి తమ పెట్టుబడిదారీ వర్గం నుండి, మేధో వర్గం నుండి, మధ్య తరగతి నుండి, కార్మికవర్గం ప్రయోజనాల కోసం కృషి చేశారు. క్లాస్ ఫర్ అదర్స్, పరోపకారం అనేది అంగీకరించకపోతే మానవ సమాజం ఘణీభవించిందని చెప్పినట్టు అవుతుంది. ఘణీభవించిన వర్గాలు, కులాలు, వర్ణ వ్యవస్థ వల్ల మార్పు సాధ్యం కాల. అవి పరిణామం చెంది పరోపకారం వైపు, మానవీయ విలువల వైపు విస్తరించడం ద్వారానే వర్గాల కదలిక, వర్గాల పరిణామం వైపు సాగుతూ ఉంటుంది.

విద్యావంతుల నుండి వచ్చిన మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, మావోలు కూడా కార్మికవర్గం నుండి వచ్చిన నాయకత్వం పట్ల కొన్నిసార్లు ఇలాగే ప్రవర్తించి, వారిది అనుభవ వాదమని, సెక్టేరియనిజం అని, ట్రేడ్ యూనియనిజం అని, మిలిటెంట్ ఆర్థికవాదమని, సందర్భానికి అనుకూలంగా రకరకాల పేర్లు పెట్టి వారిని వెనక్కి నెట్టివేశారు. ఎదుటివారి వాదాన్ని వారికే తిరగేసి చెప్పారు. ప్రవుధాన్ ఫిలాసఫీ పావర్టీ అని రాస్తే, పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ అని ఎదురుదాడి చేశారు. మిగతా సోషలిస్టులను, యుటోపియా సోషలిస్టులని విమర్శించారు. తమది సైంటిఫిక్ సోషలిజమని వర్ణించారు. నిజానికి ఈ సైంటిఫిక్ సోషలిజమనేది తార్కికంగా సాధించిన లాజికల్ సోషలిజమే తప్ప, లాజికల్ సోషలిజమే తప్ప సైంటిఫిక్ సోషలిజం కాదు. లాజికల్ కన్‌క్లూజన్ సాధించడం ద్వారా దేన్నైనా నిరూపించవచ్చు. దానికి తర్కం తెలిస్తే చాలు. తర్కం ద్వారా పూర్వపక్షం చేసి, శూన్యాన్ని సృష్టించి, ఆ శూన్యంలో తన ప్రతిపాదనలను సంశ్లేషణగా స్థిరపరుస్తారు. ఆచార్య నాగార్జునుడి కాలం నాటికి ఈ తర్క శాస్త్రం అత్యున్నతంగా అభివృద్ధి చెందింది. తక్షశిల విశ్వవిద్యాలయంలో క్రీస్తు పూర్వం ఐదో శతాబ్దం నుండి ఈ తర్క శాస్త్రం ఒక శాస్త్రంగా అభ్యసించబడుతూ వస్తున్నది. కార్మికవర్గం నుంచి వచ్చిన కార్మికులను, నాయకులను అనుభవ వాదంలో, కార్మికవర్గ మిలిటెంట్ ట్రేడ్‌యూనియనిజంలో కూరుకుపోయారని రాజకీయ చైతన్యంతో చేసే ఉద్యమాలే కార్మికవర్గ చైతన్యమని అన్నాడు. ఇలా అంతిమంగా రాజకీయ చైతన్యమే నిర్ణాయక అంశంగా తేల్చిచెప్పాడు. ఈ సందర్భంగా దీన్ని మరో కోణంలో చర్చించడం అవసరం.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## సీఎంఆర్ఎఫ్ పథకంతో పేదలకు ఆర్థిక భరోసా

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 29 జూలై ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ పథకంతో పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. అనారోగ్యం ప్రమాదవశాత్తు గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ చికిత్స చేయించుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంట్వారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మర్పల్లి మార్కెట్ చైర్మన్ మల్లేశం ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మధిర టౌన్ ఎస్సై డ్రైవర్



మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి:మధిర మున్సిపాలిటీ పరిధిలోనీ మడుపల్లి గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ60 కు చెందిన సుమారుగా వెయ్యి రూపాయల నగదు, 700 గ్రాముల వెండి పట్టీలు ఉన్న పర్సు పోగొట్టుకున్నది మధిరలో కొండ టీ స్టాల్ సమీపంలో కొండ తనయుడు మధిర టౌన్ ఎస్సై డ్రైవర్ పబ్బతి అయ్యప్ప కు పర్సు దొరికింది దానిని పోగొట్టుకున్న వృద్ధ మహిళలకు అట్టి పర్సును అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా అయ్యప్ప మానవీయ గుణాన్ని చూసి మధిర టౌన్ ఎస్ఐ సతీష్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థినికి ల్యాప్టాప్ మరియు ఆర్థిక వితరణ



మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: కలకత్తాలో ఇంజనీరింగ్ 2వ సంవత్సరం చదువుతూ ఖమ్మం సమీపానగల కొత్తూరు గ్రామ విద్యార్థిని రావు ఝాన్సీయొక్క ఆర్థిక పరిస్థితి ఆన్ లైన్ పరీక్షలు వ్రాయటానికి పడుతున్న ఇబ్బందిని తెలుసుకున్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ చొరవతో ఖమ్మం నందు గల జీ .వి మాల్ యజమాని సీతా మహాలక్ష్మి గారు మరియు చేతన ఫౌండేషన్వారి ఆర్థిక సహకారంతో ముప్పై నాలుగు వేల రూపాయల విలువ చేసే లాప్టాప్ మరియు వీరి మిత్రుల ఆర్థిక సహకారంతో ఐదువేల రూపాయలు నగదు విద్యార్థిని ఝాన్సీకి ఇచ్చునట్లుగా కృషి చేసినారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై. ప్రభాకర్ నిరుపేద ప్రతిభ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ చాంద్ పాషా, సుగ్గల రామకృష్ణారావు, షేక్ శంషుద్దీన్, మేడేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.లాప్టాప్ మరియు ఆర్థిక సహకారం అందించిన దాతలకు విద్యార్థిని ఝాన్సీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్వో ముందు బైండోవర్



ఇబ్రహీంపట్నం, జూలై 29 (ప్రజా పాలన ప్రతినిధి): మండలంలోని ఎర్ధండి గ్రామానికి చెందిన గ్రామ పెద్ద మనుషులు మరియు కుల సంఘాల పెద్దమనుషులను ఎమ్మార్వో గారి ముందు బైండోవర్ చేయడం జరిగినది. గ్రామాలలో ఎవరైనా పెద్ద మనుషులు ఎలాంటి వేలంపాటలు నిర్వహించరాదని ఎవరైనా గ్రామ పెద్ద మనుషులు ఇసుక కు గాని బెల్టుషాపుల గాని మరే ఇతర చట్టవ్యతిరేక పనులకు వేలంపాటలు నిర్వహించినట్లు అయితే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని ఎస్సై డి. నీనిషా రెడ్డి తెలిపారు.

## ఈటల రాజేంద్ర దిష్టిబొమ్మ దగ్ధం



మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి:బీజేపీ నాయకులు ఈటల రాజేందర్ బావమరిది మధుసూదన్ రెడ్డి దళితులపై చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఎస్సీ పట్టణ నాయకులు ఖమ్మంపాడు కిరణ్, నాయకులు మహాదేవపురం మాజీ సర్పంచ్ మొండెం వెంకన్న, ఇల్లూరు సర్పంచ్ కోట రామారావు, నిదానపురం గ్రామం టిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు వెంపటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దళిత సంఘాలు, దళితులు పెద్దసంఖ్యలో పాల్గొని మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల కుటుంబాలు అభివృద్ధి చెందడానికి దళితబంధు పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆశయాలను యావత్ దళిత సమాజం ఎంతో ఆనందంతో స్వాగతిస్తుంటే దళితులపై ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుమాలిన చర్య అని వారు అన్నారు.హుజూరాబాద్ నియోజకవర్గం లో దళితులను అవమానించినందుకు, వారికి ఈటల రాజేందర్ బావమరిది మధుసూదన్ రెడ్డి, ఈటల రాజేందర్ బేషరతుగా క్షమాపణ చెప్పకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అన్నారు.గ్రామాలకు బిజెపి నాయకులు వస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మాధురి, గద్దల నాని, బొల్లెద్దు సుందర్రావు, జిల్లేపల్లి బాబురావు, గద్దల రోశయ్య, స్వామి, వేల్పుల శివ, రావూరి రాజా, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు, మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, రెండో వార్డు కౌన్సిలర్ సయ్యద్ ఇక్బాల్, పరిశ శ్రీనివాసరావు, గుగులోత క్రిష్ణ నాయక్, జేవీ రెడ్డి,బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం మధిర మున్సిపాలిటీ కి ముఖ్యం



మధిర జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: మున్సిపాలిటీమధిర మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి రానున్న వర్షం కాల దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా రైన్ కోట్ ని పంపిణీ చేసిన మధిర మున్సిపల్ చైర్పర్సన్ మొండితోక లత జయాకర్ మరియు మున్సిపల్ కమిషనర్ రమాదేవిఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యం మున్సిపాలిటీకి చాలా ముఖ్యం వారు సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆమె కోరారు అదేవిధంగా మధిర మున్సిపాలిటీ లోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా మధిర ని పరిశుభ్రంగా ఉంచటం మన అందరి బాధ్యత అని తెలియజేసాఈ కార్యక్రమం లో రాము మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సూరంసెట్టి ఉషారాణి నివాళులు అరిపించిన మధిర మండల,పట్టణ కాంగ్రెస్ కమిటీ



మధిర,జులై 29, ప్రజాపాలన ప్రతినిధి: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిశోర్ గారి మాతృమూర్తి, సూరం శెట్టి నాగభూషణం సతీమణి ఉషారాణి దశదిన ఖర్మ కు హాజరుఅయి ఉషారాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మధిర మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు వారి కుటుంబం కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేస్తూ ప్రజల్లో మంచి ఆదరణ పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదేవిధంగా వివిధ పార్టీ నాయకులు జిల్లా నాయకులుమధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్త, మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్.మొహమ్మద్ అలీ, ఆవుల శ్రీను,సూర్యదేవర కోటేశ్వరరావు,బిట్ర ఉద్దండయ్యా, సంపసాల రామకృష్ణ,ఫరీద్,షేక్ గౌసుద్దీన్,మొదలుగువారు పాల్గొన్నారు...

## ఇది మరో 'జాతి రత్నాలు' అవ్వబోతుందా?

కంటెంట్ ఉన్న సినిమాలకు స్టార్స్ తో పని లేదు అని ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన జాతిరత్నాలు సినిమా నిరూపించింది. నవీన్ పొలిశెట్టి.. ప్రియదర్శి.. రాహుల్ రామకృష్ణ లు నటించిన ఆ సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ ను దక్కించుకుంది. సూపర్ హిట్ అవ్వాలంటే యూత్ ఆడియన్స్ ను కట్టిపడేసే విధంగా ఉండాలి.. ఫ్యామిలీ ఆడియన్స్ కూడా చర్చించే విధంగా ఉండాలి. అలాంటి సినిమాలు ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద మంచి కమర్షియల్ విజయాలను దక్కించుకుంటున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఉప్పెన సినిమా కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ గా నిలిచింది. ఆ సినిమా లో స్టార్స్ లేకున్నా.. కొత్త దర్శకుడు కొత్త హీరో కొత్త హీరోయిన్ అయినా కూడా ఉప్పెనల వసూళ్లు వచ్చాయి. ఇప్పుడు అదే తరహాలో ఒక మంచి యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ఒక సినిమా రాబోతుంది. అదే ఎస్ ఆర్ కళ్యాణ మండపం. ఈ సినిమా గురించి గత సంవత్సరం నుండి సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఈ సినిమాలోని పాటలు ఇప్పటికే జనాల్లో బాగా ప్రాచుర్యం పొందాయి. చూశాలే కల్లార పాట చాలా కాలంగా ట్రెండ్ అవుతూ ఉంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ముగ్గురు కుర్రాళ్ల కథ ను ఈ సినిమాలో చూపించబోతున్నట్లుగా తెలుస్తోంది. పైగా ఈ సినిమాలో సాయి కుమార్ పాత్ర చాలా ప్రత్యేకంగా ఉ



ంటుందట. ఇన్నాళ్లు రొటీన్ పాత్రలు చేస్తున్న సాయి కుమార్ ఈ సినిమాలో తాగుబోతు పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ సినిమా ఖచ్చితంగా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ట్రైలర్ చూసిన తర్వాత ఇది మరో జాతిరత్నాలు సినిమా అవుతుందా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. జాతి రత్నాలు సినిమాలో మాదిరిగా ఈ సినిమాలో కూడా ఆరోగ్యవంతమైన కామెడీ ఉన్నట్లుగా అనిపిస్తుందని.. అలాగే కొన్ని సెంటిమెంట్ ఎమోషనల్ సన్నివేశాలు కూడా ఈ సినిమాలో ఉండబోతున్నట్లుగా ట్రైలర్ చూస్తుంటే అనిపిస్తుంది. హీరోగా కిరణ్ అబ్బవరపు గత చిత్రంతో మంచి పేరు దక్కించుకున్నాడు. ఈ సినిమాకు అతడే స్వయంగా కథను స్క్రీన్ ప్లే మరియు మాటలను అందించడం విశేషం. ఇక ఈ సినిమాలో యూట్యూబ్ స్టార్ గా మంచి గుర్తింపు దక్కించుకున్న అనీల్ జీలా కూడా నటిస్తున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో యూత్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్స్ తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా కావాల్సినంతగా ఉంటాయని యూనిట్ సభ్యులు చెబుతున్నరు. వచ్చే వారం ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రాబోతుంది. ఈమద్య కాలంలో సినిమాలు కరోనా కారణంగా విడుదల కాలేదు. ఈ సినిమా కనుక కాస్త యూత్ కు కనెక్ట్ అయ్యేలా ఉంటే మాత్రం ఊహించని విధంగా భారీగా వసూళ్లు సాధించడం ఖాయం అంటూ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## భీమల్ నాయక్ కోసం దిగ్గజ సినిమాటోగ్రాఫర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ – టాలీవుడ్ హంక్ రానా కథానాయకులుగా యంగ్ ట్యాలెంటెడ్ డైరెక్టర్ సాగర్.కె.చంద్ర ఓ చిత్రాన్ని తెరక్కించనున్న సంగతి తెలిసిందే. భీమల్ నాయక్ అనేది టైటిల్. అయ్యారే అప్పట్లో ఒకడుండేవాడు వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన సాంగర్ చంద్ర తనదైన శైలి కంటెంట్ తో ఆన్ సెట్స్ కు వెళ్లబోతున్నారు. పవన్ లో రియల్ క్వాలిటీస్ ని సైతం సాగర్ చంద్ర తట్టిలేపనున్నారనే ప్రచారం సాగుతోంది. ఈ చిత్రానికి సాగర్ చంద్ర ఫస్ట్ క్లాస్ టెక్నీషియన్లని ఎంపిక చేసే పనిలోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఛాయాగ్రాహకుడిగా ప్రసాద్ మూరెళ్లను ఎంపిక చేసారు. కానీ ఆయన అనివార్య కారణాల వల్ల ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థానాన్ని రవి కె. చంద్రన్ తో ఫుల్ ఫిల్ చేస్తున్నట్లు తెలిసింది. అధికారికంగాను ఆ విషయాన్ని రవి కె. చంద్రన్ ఫైనల్ చేసారు. ఓ మేకింగ్ వీడియోతో కొత్త జర్నీ ప్రారంభమైనట్లు ట్వీట్ చేసి చెప్పారు. రవి కె. చంద్రన్ చాలా సీనియర్ సినిమాటోగ్రాఫర్. చాలా మలయాళ సినిమాలకు పనిచేసారు. మోహన్ లాల్–మమ్ముట్టి లాంటి టాప్ స్టార్ల సినిమాలకు పనిచేసారు. అలాగే పలు బాలీవుడ్ సినిమలకు తన కెమెరా పనితనం చూపించారు. టాలీవుడ్ లో భరత్ అనే నేను చిత్రంతో అడుగు పెట్టారు. ఆ సినిమా బ్లాక్ బస్టర్ అవ్వడంతో పాటు..రవి. కె. చంద్రన్ పనితనాన్ని మంచి ప్రశంసలు దక్కాయి. తాజాగా మరోసారి



పవర్ స్టార్ సినిమాతో మళ్లీ కంబ్యాక్ అవుతున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. స్క్రిప్టుకి తగ్గ నటీనటుల కోసం టీమ్ వెతుకుతోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మిస్తుంది.

## బుల్లి తెరపై కూడా వకీల్ సాబ్ జోరు




టాలీవుడ్ లో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎంతటి స్టార్ హీరో సినిమా ఉన్నా కూడా ఆయన సినిమాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడతారు. సినిమాకు కాస్త పాజిటివ్ టాక్ వచ్చిందంటే చాలు ఇక రికార్డుల మోత మోగుతుంది. అలాంటి పవర్ స్టార్ చాలా గ్యాప్ తర్వాత నటించిన తాజా చిత్రం వకీల్ సాబ్. అసలు ఈ మూవీ రికార్డులు ఎలా ఉండేవో కానీ ఈ సినిమా కేవలం 14 రోజులు మాత్రమే థియేటర్లలో ప్రదర్శించారు. అలా కాకుండా సినిమా మొత్తాన్ని థియేటర్లలో ప్రదర్శిస్తే రికార్డులు ఎలా ఉండేవో అని పలువురు ఫ్యాన్స్ అభిప్రాయం. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హిందీ లో మెగా స్టార్ అమితాబ్ బచ్చన్ నటించిన పింక్ మూవీకి రిమేక్ గా వకీల్ సాబ్ ను తీసుకు వచ్చాడు. అయినా కూడా ఇక్కడ పవన్ అభిమానులు ఆ మూవీని భారీ హిట్ చేశారు. ఈ మూవీకి వేణు శ్రీ రామ్ దర్శకత్వం వహించగా... బడా నిర్మాత దిల్ రాజు నిర్మించాడు. థియేటర్లు మూత పడిన తర్వాత ఈ మూవీ అమోజాన్ ప్రైమ్ లో విడుదలయింది. అక్కడ కూడా మంచి ప్రేక్షకాదరణ పొందింది. ఆ తర్వాత ఈ మూవీని గత వారం జీ తెలుగులో ప్రసారం చేశారు. ఈ చిత్ర ప్రసార సమయంలో ఇండియా జట్టు క్రికెట్ మ్యాచ్ ఉంది. అటువంటి సమయంలో జీ తెలుగులో ప్రసారం చేయడం అంటే కాస్త సాహస నిర్ణయం అంటూ టాక్ వినిపించింది. టీఆర్పీ రేటింగ్ ఎలా ఉంటుందో అని పవర్ స్టార్ అభిమానులతో పాటు పలువురు ఇండస్ట్రీ వర్గాల వారు కూడా ఆందోళన చెందారు. పవర్ స్టార్ హవా అక్కడ కూడా మామూలుగా లేదు. ఈ చిత్రం అక్కడ కూడా దుమ్మరేపింది. అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తుతూ.. దాదాపు 19.12 రేటింగ్ సాధించి ఔరా అని అనిపించింది. ఇక ఈ మూవీ విషయానికి వస్తే ఈ సినిమాలో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ లాయర్ గా కనిపించగా... అందాల ముద్దు గుమ్మలు నివేదా థామస్ అనన్యా నాగళ్ల అంజలి లీడ్ రోల్స్ లో నటించారు. బాలీవుడ్ చూసిన మూవీయే అయినప్పటికీ పవర్ స్టార్ మానియాతో ఈ మూవీకి అనుకోని విజయాన్ని కట్టబెట్టారు ఆయన అభిమానులు. ఇక మరో బ్యూటీ తమిళ స్టార్ నటుడు కమల్ హాసన్ కూతరు శృతి హాసన్ ఈ మూవీలో పవన్ కు జోడిగా నటించింది. ఇంతకు మునుపే గబ్బర్ సింగ్ మూవీలో కూడా వీరిద్దరూ హీరో హీరోయిన్లుగా స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఆ మూవీలో ఈ జంటకు మంచి మార్కులు పడ్డాయి. వరుస విజయాలతో జైత్ర యాత్ర కొనసాగిస్తున్న యువ సంగీత దర్శకుడు ఎస్. ఎస్. థమన్ ఈ మూవీకి స్వరాలు సమకూర్చాడు. ఈ చిత్రాన్ని నిర్మించిన దిల్ రాజు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కు అభిమాని కూడా కావడం మరో విశేషం. ఇలా వచ్చిన వకీల్ సాబ్ అందరి అంచనాలను అందుకుంటూ భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. తాజాగా బుల్లి తెరపై కూడా సూపర్ హిట్ ను దక్కించుకుని వకీల్ సాల్ కు తిరుగు లేదు అన్నట్లుగా నిరూపించుకుంది. వకీల్ సాబ్ సినిమా షూటింగ్ జరుగుతున్న సమయంలోనే సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. కాని కరోనా కారణంగా సినిమా ఆలస్యం అయ్యింది. అయినా కూడా అభిమానులు ఈ సినిమాను సూపర్ హిట్ చేశారు.




## 'గుంటూరు మిర్చి' ఘాటు చూపించిన బిబి మెహబూబ్

తెలుగు బిగ్ బాస్ సీజన్ 4 తో మంచి గుర్తింపు దక్కించుకున్న కంటెస్టెంట్స్ లో మెహబూబ్ దిల్ సే ఒకరు. యూట్యూబ్ స్టార్ గా అంతకు ముందు కొద్ది మందికి తెలిసిన మెహబూబ్ బిగ్ బాస్ లో డాన్స్ లతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా సోహెల్ మరియు మెహబూబ్ ల స్నేహం.. వారిద్దరి మద్య జరిగే సంఘటనలు సన్నివేశాలు సంభాషణలు అన్ని కూడా ప్రేక్షకులను అలరించాయి. ఓట్లు వచ్చినా కూడా మెహబూబ్ ను ఒకరి కోసం ఎలిమినేట్ చేశారంటూ ప్రేక్షకులు ఆ సమయంలో బిగ్ బాస్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో ఫినాలే రోజున చిరంజీవి నుండి మెహబూబ్ కు దక్కిన ప్రశంసలతో ఆయన స్థాయి మరింతగా పెరిగింది. మెగా స్టార్ చిరంజీవి స్వయంగా నీ డాన్స్ బాగుంది అంటూ మెహబూబ్ కు కితాబివ్వడంతో పాటు అభినందనలు తెలియజేశారు. బిగ్ బాస్ తర్వాత మెహబూబ్ చాలా బిజీ అయ్యాడు. సినిమాల్లో వరుసగా నటిస్తూ వస్తున్నాడు. తాజాగా హీరోగా గుంటూరు మిర్చి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దం అయ్యాడు. మాస్ మసాలా ఎలిమెంట్స్ తో మెహబూబ్ ను ఈ సినిమాలో దర్శకుడు అనిల్ విశ్వనాథ్ చూపించబోతున్నట్లుగా తాజాగా విడుదల అయిన టీజర్ తో అనిపిస్తుంది. మెహబూబ్ లోని మాస్ యాంగిల్ తో పాటు అతడి నటన ప్రతిభను కూడా ఈ సినిమాలో చూపించబోతున్నాడు. టీజర్ సాయి కుమార్ వాయిస్ ఓవర్ తో అందరి దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు హీరోయిన్స్ తో ఈ సినిమాలో మెహబూబ్ రొమాన్స్ చేయబోతున్నాడు. పల్లె వాతావరణంలో రూపొందిన ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులను అలరించే విధంగా ఉంటుందనే నమ్మకంను టీజర్ కలుగ జేస్తుంది. మెహబూబ్ ఈ సినిమా తో హీరోగా బిజీ అవుతాడా.. గుంటూరు మిర్చి తెలుగు ప్రేక్షకులను ఎంటర్ టైన్ చేస్తుందా చూడాలి.




## మాస్ కా దాస్ వదిలిన 'మెరిసే మెరిసే' ట్రైలర్..!

'హుషారు' 'ప్లే బ్యాక్' ఫేమ్ దినేష్ తేజ్ – శ్వేతా అవస్తి జంటగా నటించిన తాజా చిత్రం "మెరిసే మెరిసే". కె. పవన్ కుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించాడు. కొత్తూరి ఎంటర్టైన్మెంట్స్ ఎల్ఎల్పి బ్యానర్ పై వెంకటేష్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. లవ్ కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమా పీవీఆర్ పిక్చర్స్ ద్వారా ఆగస్టు 6న థియేటర్లలో రిలీజ్ అవుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా 'మెరిసే మెరిసే' సినిమా థియేట్రికల్ ట్రైలర్ ను 'మాస్ కా దాస్' హీరో విశ్వక్ సేన్ విడుదల చేసి మూవీ టీమ్ కు బెస్ట్ విషెస్ అందించారు. తండ్రులు అందరూ సంపాదించడానికి పుడితే.. దాన్ని ఎంజాయ్ చేయడానికి తనలాంటి వాళ్ళు పుడతారు అంటూ హీరో తన క్యారక్టరైజేషన్ ఏంటో చెప్పడంతో ఈ ట్రైలర్ ప్రారంభం అయింది. ఎనిమిది నెలల్లో పెళ్లి పెట్టుకొని ఈ గ్యాప్ లో ఫ్యాషన్ డిజైనర్ అవ్వాలనుకునే అమ్మాయిగా హీరోయిన్ ని చూపించారు. విభిన్న మనస్తత్వాలు కలిగిన వీరిద్దరి మధ్య ప్రేమ ఎలా పుట్టింది.. ఈ క్రమంలో ఏర్పడిన మనస్పర్థలు ఎమోషన్స్ లను ఈ ట్రైలర్ చూపిస్తోంది. ఇందులో సంజయ్ స్వరూప్ – గురు రాజ్ – బిందు – సంధ్య జనక్ – మని – శశాంక్ – నానాజీ ఇతర పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ కొడకండ్ల సంగీతం సమకూర్చారు. 'పెళ్లిచూపులు' నాగేష్ సినిమాటోగ్రఫీ అందించగా.. మహేశ్ ఎడిటింగ్ చేశారు. ట్రైలర్ విడుదల సందర్భంగా హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. "దినేష్ నేనూ 'హుషారు' సినిమా టైమ్ నుంచి ఫ్రెండ్స్. కలిసి క్రికెట్ బాగా ఆడేవాళ్లం. తను మంచి పెర్ఫార్మర్. టాలెటెండ్ ఆర్టిస్ట్. 'మెరిసే మెరిసే' ట్రైలర్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. ట్రైలర్ చాలా బాగుంది. చివరలో దినేష్ చెప్పిన డైలాగ్ సూపర్. థియేటర్లు ఓపెన్ అవడం సంతోషకరం. ఎన్ని ప్లాట్ ఫామ్స్ ఉన్నా థియేటర్ లో సినిమా చూసిన అనుభూతి వేరు. ఆగస్టు 6న థియేటర్ లలో రిలీజ్ అవుతున్న ఈ చిత్రాన్ని తప్పక చూడండి" అని అన్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు విశ్వక్ సేన్ కు కృతజ్ఞతలు తెలిపారు. 'మెరిసే మెరిసే' ట్రైలర్ ను విశ్వక్ సేన్ విడుదల చేయడం సంతోషంగా ఉందని.. ఆయన సక్సెస్ ఫుల్ హ్యాండ్ తమ సినిమాకూ కలిసొస్తుందని ఆశిస్తున్నామని.. ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నామని అన్నారు.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్
BUSSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989